S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267


# సమయం

మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 18 | సంచిక: 337 | ఎడిటర్ : విక్రం కుమార్ | బుధవారం 20 ఆగస్టు 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |



- ఖరారు చేసిన విపక్ష నేతలు
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటన
- సుదర్శన్‌రెడ్డి స్వస్థలం రంగారెడ్డి జిల్లా

ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా

## జస్టిస్ సుదర్శన్ రెడ్డి

భారత ఉప రాష్ట్రపతి పదవికి ఇండియా కూటమి తరపున అభ్యర్థిగా రంగారెడ్డి జిల్లా కందుకూరు దగ్గరలోని ఆకులమైలారం గ్రామానికి చెందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సుదర్శన్ రెడ్డి ప్రకటించారు. ఎన్డీయే తరపున తమిళనాడుకు చెందిన సీపీ రాధాకష్ణన్‌తో సుదర్శన్ రెడ్డి పోటీ పడనున్నారు.

04

# తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుందాం



## పార్టీలకతతీంగా ఎన్టీఆర్ స్ఫూర్తితో ఓటేద్దాం

- రాజ్యాంగ పరిరక్షణకు ఈ ఎన్నిక ఎంతో ముఖ్యం
- తెలుగు రాష్ట్రాల పార్టీల నేతలకు సీఎం రేవంత్ వినతి


తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి కీలక విజ్ఞప్తి చేశారు. విపక్ష ఇండియా కూటమి ఉ పరాష్ట్రపతి అభ్యర్థి అయిన జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు. టీడీపీ, వైసీపీ, బీఆర్ఎస్, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. సుదర్శన్ రెడ్డికి మద్దతు తెలపాలన్నారు.

**హైదరాబాద్, ఆగస్టు 19:** పార్టీలకు అతీతంగా తెలుగువాడైన జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయనను కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపిక చేయలేదని, ఇండియా కూటమి అభ్యర్తిగా మాత్రమే ఎంపిక చేశారని అన్నారు. పివిని నంద్యాల నుంచి ఎన్నుకునే సమయంలో ఆనాడు ఎన్టీఆర్ ఏకగ్రీవ ఎన్నికకు పిలుపునిచ్చారని, ఆయన స్ఫూర్తితో మనమంతా తెలుగువాడైన సుదర్వన్ రెడ్డిని గెలిపించుకుందామని అన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది.

మిగతా 2 లో

# భారత్-చైనా సంబంధాల్లో స్థిరమైన పురోగతి

- ప్రధానితో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భేటీ
- ఇరు దేశాల మధ్య సంబంధాలపై చర్చ
- సానుకూల సమావేశంగా ప్రధాని మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ :** భారత్-చైనా సంబంధాలలో ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. భారత్, చైనా మధ్య సంబంధాలు స్థిరమైన పురోగతిని సాధించాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. గత ఏడాది రష్యాలోని కజాన్‌లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో తన భేటీ- అనంతరం పరిస్థితుల్లో సానుకూల మార్పు వచ్చిందన్నారు. భారత పర్యటనలో ఉన్న చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీ మంగళవారం ప్రధాని మోదీతో భేటీ- అయ్యారు. అనంతరం ప్రధాని ఈ మేరకు ట్వీట్ చేశారు. వాంగ్ యీని

మిగతా 2 లో



# జంబో రాకెట్ నిర్మిస్తున్నాం

## 40 అంతస్థుల భారీ రాకెట్ నిర్మాణం

## ఇస్రో ఛైర్మన్ నారాయణన్ వెల్లడి

**హైదరాబాద్ :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో కీలక ముందడుగు వేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఏకంగా 40 అంతస్తుల భవనమంత భారీ రాకెట్ నిర్మించే పనిలో నిమగ్నమైనట్లు- ఆ సంస్థ ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం లో ఆయన మాట్లాడుతూ

మిగతా 3 లో



ఫలించిన ప్రభుత్వ ఒత్తిడి

## ఎంపీల పోరాటం!

50 వేల మెట్రిక్ టన్నులు కేటాయించడానికి కేంద్రం హామీ

.. వివరాలు 4లో

# ప్రతి నిర్ణయం పేదల కోసమే

## సేవతో తృప్తి.. సాయంతో సంతృప్తి

- సాయంతో పాటు, భరోసానూ ఇచ్చేలా మార్గదర్శులు బాధ్యత తీసుకోవాలి
- నేనూ మార్గదర్శినే.. 250 కుటుంబాల బాగోగులకు సమయం కేటాయిస్తా..
- పీ4 అమలు కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

“మనుషులై పుట్టిన తర్వాత చనిపోవడం ఎప్పుడోసారి ఖాయం. చనిపోయిన తర్వాత ప్రజలు గుర్తుపెట్టుకునేలా బతకాల్సిన అవసరం ఉంది. అదే నిజమైన జీవితం' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు అన్నారు. ఏపీలో పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన పీ4 అమలు కార్యక్రమాన్ని మంళగిరిలో సీఎం చంద్రబాబు ప్రారంభించారు.”



**అమరావతి:** కూటమి ప్రభుత్వం ప్రతి నిర్ణయమూ పేదలను దృష్టిలో పెట్టుకునే తీసుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమం అమలును మంగళవారం సీఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది ఉగాది నాడు పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించగా.. అప్పటి నుంచి బంగారు కుటుంబాలు, మార్గదర్శుల ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం

మిగతా 5 లో

# హైదరాబాద్‌లో మరో దుర్ఘటన

## వినాయక విగ్రహం తరలిస్తుండగా షాక్

## ఇద్దరు యువకుల దుర్మరణం



.. వివరాలు 2లో

## రామంతాపూర్ దుర్ఘటనపై హెచ్ఆర్‌సీ సీరియస్



# సోషల్ మీడియా దుష్ప్రచారాలపై కఠిన చర్యలు

- అవసరమైతే చట్టం తేవడానికి వెనకాడం
- వైసీపీ దుర్మార్గపు ప్రచారాలను అడ్డుకుంటాం
- హోం మంత్రి వంగలపూడి అనిత

**అమరావతి :** సోషల్ మీడియా పోస్టులపై ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు- చేసి నిజానిజాలు పరిశీలిస్తాం అని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తే చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని

మిగతా 5 లో

# కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టులో సవాల్

- నివేదికపై స్టే ఇవ్వాలని కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లు
- త్వరలో అసెంబ్లీలో చర్చకు రానున్న సమయంలో పిటిషన్లు
- హైకోర్టుకు ఎక్కడంతో మరోమారు సర్వత్రా చర్చ

02



విద్యా, ఉద్యోగాల్లోనే

# రిజర్వేషన్లు

- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ప్రత్యామ్నాయం
- బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు

03



# హైదరాబాద్‌లో మరో దుర్ఘటన

## వినాయక విగ్రహం తరలిస్తుండగా విద్యుత్ షాక్

## హైటెన్షన్ వైర్ తగలడంతో ఇద్దరు యువకుల దుర్మరణం

**హైదరాబాద్, ఆగస్ట్ 19:** హైదరాబాద్ రామంతాపూర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకుల్లో విషాదం మరువకముందే బండ్లగూడలో మరో ఘటన చోటుచేసుకున్నది. వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తుండగా విద్యుత్ షాక్‌తో ఇద్దరు యువకులు మృతిచెందారు. కొందరు యువకులు భారీ వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో బండ్లగూడ వద్ద లంబోదరుడి విగ్రహానికి హై టెన్షన్ వైరు తరగలడంతో ట్రాక్టర్‌కు విద్యుత్ షాక్ తగిలింది. దీంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిని అఖిల్ అనే యువకుడిని దవాఖానకు తరలించారు. మృతులను టోని (21), వికాస్ (20)గా గుర్తించారు. కరెంటు షాక్‌తో ట్రాక్టర్ -టైర్లు పూర్తిగా కాలిపోయాయి. దీంతో క్రేన్ సహాయంతో వినాయక విగ్రహాన్ని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. రామంతాపూర్‌లోని గోఖలేనగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా రథంపై శ్రీకృష్ణుడి ఉరేగింపు కోసం ప్రత్యేక రథాన్ని తయారు చేశారు. ఆదివారం రాత్రి స్థానిక వీధుల్లో యాదవ సంఘం భవనం నుంచి శ్రీకృష్ణుడి ఉరేగింపు చేపట్టారు. ఓవైపు వర్షం పడుతుండగా మరోవైపు భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణుడి రథయాత్ర కొనసాగింది. ఉరేగింపు దాదాపు పూర్తయి తిరిగి రథాన్ని యాదవ సంఘ భవనం వద్ద పెట్టేందుకు వెళ్తుండగా రథాన్ని ముందుకు లాగుతున్న జీపు ఆగిపోయింది. మరో వంద అడుగుల దూరం ఉండటంతో చేతులతో తోస్తూ వెళ్లారు. మరో 50 అడుగుల దూరం ఉండగానే ఆకస్మాత్తుగా రథాన్ని లాగుతున్న వాళ్లు గట్టిగా అరుస్తూ కిందపడి పోయారు. అప్పటికే రథంపై ఉన్న వాళ్లు ఏం జరిగిందో అర్థం కాక పరుగులు పెట్టారు. వేలాడుతున్న విద్యుత్తు తీగ రథానికి తగిలి షాక్ కొట్టింది. దీంతో వెనుక నుంచి తోస్తున్న వాళ్లు 9 మంది అపస్మార స్థితిలో పడిపోయారు. వారిని రక్షించేందుకు స్థానికులు కొందరికి సీపీఆర్ కూడా చేసినా ఫలితం లేకుండాపోయింది. ఐదుగురు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. మరో నలుగురిని చికిత్స కోసం వివిధ దవాఖానాలకు తరలించారు.

# ఇందిరమ్మ ఇళ్ల అవతవకలపై విచారణ

**హైదరాబాద్, ఆగస్టు 19:** హుజుర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని జానపహాడ్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులో జరిగిన అవకతవకలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీరియస్‌గా స్పందించారు. అవకతవకల విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు ఏసీబీ కేసు నమోదు చేయాలంటూ జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. తక్షణమే రంగంలోకి దిగిన జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు- ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఒకటి, రెండు రోజుల్లో వెంకటయ్య అరెస్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# రామంతాపూర్ విద్యుత్ దుర్ఘటనపై హెచ్‌ఆర్‌సీ సీరియస్

## నివేదిక సమర్పించాలని ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 19:** హైదరాబాద్ రామంతపూర్‌లో శ్రీ కృష్ణుని శోభాయాత్రలో రథానికి కరెంట్ తీగలు తగిలి షాక్ కొట్టడంతో ఆరుగురు మృతి చెందిన ఘటనపై హ్యూమన్ రైట్స్ కమిషన్ సీరియస్ అయింది. సుమోటోగా కేసును స్వీకరించింది. హైదరాబాద్ రామంతపూర్‌లో కృష్ణ జన్మాష్టమి శోభ యాత్రలో ఆరుగురి ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర విషాదకరమని ఐఈ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ దుర్ఘటనకు కారణం, అధికారుల నిర్లక్ష్యం, తక్షణ పరిష్కార చర్యలు, బాధితుల కుటుంబాలకు పరిహారం.. భద్రతా చర్యలపై సెప్టెంబర్ 22వ తేదీ లోపు సమగ్ర నివేదిక సమర్పించాలని సీఎండీకి ఆదేశాలు జారీ చేసింది. రామంతాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకృష్ణుని జన్మాష్టమి సందర్భంగా రాత్రివేళ గోకుల్ నగర్ యాదవ సంఘం దగ్గర శోభాయాత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వందలమంది యాదవులు, ఇతర కులస్తులు పాల్గొని పూజలు చేశారు. సంబురంగా పిల్లలతో ఉట్టి కొట్టే కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. రాత్రి 9 గంటలకు రథంలో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఉంచి.. శోభాయాత్ర మొదలుపెట్టారు. ఈ యాత్ర గోకుల్ నగర్ యాదవ సంఘం నుంచి ప్రారంభమై ఓల్డ్ రామంతాపూర్, ఆర్టీసీ కాలనీ, శారదనగర్ మీదుగా సాగింది. రాత్రి 12.15 గంటలకు గోకుల్ నగర్ యాదవ సంఘానికి చేరే క్రమంలో రథాన్ని లాగే వెహికల్ మొరాయించింది. ఎంతకీ స్టార్ట్ అవ్వకపోవడంతో దగ్గరలోనే ఉంది కదా అని సుమారు15 మంది రథాన్ని మండపానికి లాగే ప్రయత్నం చేశారు. అదే సమయంలో జోరుగా వర్షం పడుతున్నది. పై భాగంలో వేలాడుతున్న కేబుల్ వైర్‌కు తాకి రథం ముందుకు వెళ్లలేదు. దీంతో కర్రలతో ఆ కేబుల్ వైర్‌ను పైకి లేపేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో మెయిన్ వైరు తెగి రథానికి తాకడంతో ముందు ఇనుప కడ్డీని లాగుతున్న ఐదుగురు ఎగిరిపడ్డారు. వారిని పట్టుకుని ఉన్న మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. దుర్ఘటనలో కరెంట్ షాక్ తగిలి మొత్తం ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు.

# గణేశ్ ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

## సమిక్షా సమావేశంలో మంత్రి పొన్నం విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 19:** హైదరాబాద్ సహా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో రానున్న గణేష్ ఉత్సవాలను తెలంగాణ, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా వైభవోపేతంగా నిర్వహిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల గణేష్ ఉత్సవాలు-2025 ఏర్పాట్ల పై ఎంసిఆర్ హెచ్ఆర్ డి లో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన సమన్వయ సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, డీజీపి డా జితేందర్ , ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, భాగ్యనగర్, బాలాపూర్, ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఈ నెల 27 వ తేదీన ప్రారంభమై సెప్టెంబర్ 6 వ ముగియనున్న గణేష్ ఉత్సవాలు-2025 సజావుగా జరిపేందుకు నిర్వాహకులు,ప్రజలు తమ పూర్తి సహకారం అందించాలనీ ప్రభుత్వం తరపున కోరుతునన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచన, మార్గదర్శనం మేరకు గణేష్ ఉత్సవాల ప్రతిష్టాపన, నిర్వహణ, నిమజ్జనం సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా , ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఇది అందరి పండుగ. హైదరాబాద్ లో జరిగే బిగ్గెస్ట్ ఫెస్టివల్. అన్ని ప్రభుత్వ శాఖలు, ఉత్సవ సమితి ,ప్రజలు పరస్పర సహకారంతో సక్సెస్ చేద్దామని మంత్రి అన్నారు. వేడుకల్లో బడ్జెట్, మౌలిక సదుపాయాల సహకారం అందిస్తున్నామని కమిషనర్ మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

# తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుందాం

మొదటి పేజీ తరువాయి

రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి. తెదేపా, వైకాపా, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలి. చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో పీవీపై పోటీ పెట్టకుండా గెలిపించారు. తెలుగువాడు అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో సహకరించారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పార్టీలకతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం తెలంగాణ ప్రజలకు గర్వ కారణమనిన్నా రు. కేసీఆర్, చంద్రబాబు, జగన్, ఒవైసీ ఒకే మాటపై నిలబడి పార్టీలకతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు.



దేశంలో రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని.. ఓట్ల చోరీతో దేశాన్ని పరిపాలించాలని చూస్తున్నారని అన్నారు సీఎం రేవంత్. రాజ్యాంగాన్ని రక్షించడం అందరి బాధ్యత అని.. రాజ్యాంగ సంస్థలను రక్షించుకోవడం ఇప్పుడు అవసరమని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చేస్తున్నవారిని ఓడించాలని.. రైతు కుటుంబంలో జన్మించిన సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించడమే కాకుండా.. రాజ్యాంగ నిపుణుడిగా సుదర్శన్ రెడ్డికి పేరు ఉందని అన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించినందుకు ఇండియా కూటమికి తెలంగాణ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు సీఎం రేవంత్. తెలుగు రాష్ట్రాల ఎంపీలంతా ఒకతాటిపైకి వచ్చి సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు, పొంగులేటి, పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టులో సవాల్

## నివేదికపై స్టే ఇవ్వాలని కేసీఆర్, హరీష్ పిటిషన్లు

## అసెంబ్లీలో చర్చకు రానున్న సమయంలో పిటిషన్లు

## హైకోర్టుకు ఎక్కడంతో మరోమారు సర్వత్రా చర్చ

**హైదరాబాద్, ఆగస్టు 19:** కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణ అర్హత లేదని, కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ ఛైర్మన్‌గా జ్యుడిషియల్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం విచారణకు నియమించింది. దాదాపు 16 నెలలు ఘోష్ కమిషన్.. నాటి ముఖ్యమంత్రి, అప్పటి సాగునీటి, ఆర్థిక మంత్రులు.. ఐఏఎస్, ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థలు, ప్రజాసంఘాలు, పాత్రికేయులు, ముందుకొచ్చిన ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించింది. కేసీఆర్, హరీశ్‌రావు, ఈటలను ప్రశ్నించి... వారి వివరణను విశ్లేషించింది. గత నెల 31వ తేదీన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. కమిషన్ నివేదికను మంత్రివర్గం ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై హైకోర్టుకు



వెళ్లారు. ఈ మేరకు ఇద్దరు హైకోర్టులో వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ వేసిందని.. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కేసీఆర్, హరీష్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ రకంగా ఉందని ఆరోపించారు. వీరి పిటిషన్లు 2025, ఆగస్ట్ 20న విచారణకు వచ్చే అవకాశం ఉన్నట్లు- తెలిసింది. కేసీఆర్, హరీష్ రావు పిటిషన్లపై హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందని ఉత్కంఠ నెలకొంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బారాజ్‌ల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ ఏర్పాటు- చేసిన సంగతి తెలిసిందే. 2024, మార్చి 14న జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన ఏకసభ్య న్యాయవిచారణ కమిషన్ దాదాపు 15 నెలల పాటు విచారణ జరిపింది. వీటికి సంబంధించిన డీపీఆర్, డిజైన్లను పరిశీలించిన కమిషన్.. విజిలెన్స్ రిపోర్ట్ ఆధారంగా ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులను విచారించింది. విచారణలో భాగంగా అప్పటి సీఎం కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, ఇరిగేషన్ మినిస్టర్ హరీష్ రావును కూడా కమిషన్ విచారించింది. అధికారులు, క్రాంటాక్టర్లు, రాజకీయ నాయకులు ఇలా మొత్తం 115 మందిని విచారించి వారి స్టేటె-÷-మంట్లు- రికార్డ్ చేసింది కమిషన్. వారి వాంగ్మూలాలను విశ్లేషించి తుది రిపోర్టును తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించింది. కాళేశ్వరం ఫైనల్ రిపోర్ట్ ప్రభుత్వానికి చేరడంతో అందులో ఏముందనే దానిపై ఉత్కంఠ నెలకొంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ కాపీ ఇవ్వాలని బీఆర్ఎస్ ప్రభుత్వానికి కోరగా.. అందుకు సర్కార్ నో చెప్పింది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టును నేరుగా అసెంబ్లీలోనే టేబుల్ చేసి చర్చ జరుపుతామని స్పష్టం చేసింది. ఈ తరుణంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై స్టే ఇవ్వాలని కోరుతూ కేసీఆర్, హరీష్ రావు కోర్టు మెట్లు ఎక్కడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# బెట్టింగ్ యాప్‌లకు ముకుతాడు

## ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేబినేట్ ఆమోదం

## నేడు పార్లమెంట్‌ముందుకు..

## కేంద్ర కేబినేట్ పలు కీలక నిర్ణయాలు



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 19 :** ఆన్‌లైన్ బెట్టింగ్‌ను అరికట్టే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకురాబోతోంది. దీనికి ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం డిల్లీలో కేంద్ర కేబినెట్ భేటీ- అయ్యింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. భేటీ- అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌ను ఇకపై తీవ్ర నేరంగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ వేదికగా బెట్టింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదని, భారీ జరిమానాలు విధించే విధంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లును రూపొందించినట్లు తెలిపింది. ఇకపై ఆన్‌లైన్ గేమింగ్ ఫ్లాట్‌ఫామ్స్‌పై కేంద్రమే నేరుగా నిఘా పెట్టనుంది. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్స్ ఆగడాలకు మన దేశంలో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. ఈజీ మనీ కోసం అత్యాశతో కొందరు, వ్యసనాల బారిన పడి ఇంకొందరు.. పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటలు మునిగి తేలుతున్నారు. గతంలో ఈ వ్యసనం కొంతమంది యువత వరకే పరిమితమవగా..ఇప్పుడది ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, సాఫ్ట్వేర్ ఇంజినీర్లు, బ్యాంకర్లు..అనే తేడా లేకుండా ప్రతి రంగానికి చేరింది. ప్రతి వంద మందిలో దాదాపు 95 శాతం మంది చేతులు కాల్చుకుని, ఆర్థికంగా చితికిపోతున్నారు. డబ్బుల కోసం కొందరు అడ్డదారి తొక్కుతుండగా..అవమానంగా భావించేవారు తమ ప్రాణాలతోపాటు కుటుంబ సభ్యుల ప్రాణాలు బలి తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకపై ఈ ఆన్ లైన్ బెట్టింగ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఏదైనా పెద్ద ఘటన.. లేదంటే కుటుంబ సభ్యులు వీటి బారినపడి బలైన చోట మాత్రమే ఫిర్యాదు ఆధారంగా పోలీసులు స్పందిస్తున్నారు. లేదంటే ఇది తమ పనికాదన్నట్టు- లైట్ తీసుకుంటు-న్నారనే విమర్శలున్నాయి. పలువురు సినీ, క్రీడా ప్రముఖులు ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ యాప్స్‌పై నిషేధం ఉంది. అయిన ప్పటికీ నిఘా వ్యవస్థల కళ్లుగప్పి కొందరు వీటిని వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్స్‌పై చర్యలకు కేంద్రం సిద్ధమైనట్లు- తెలుస్తోంది. ఇకపోతే రాజస్థాన్‌లోని కోటా- బుందిలో రూ.1507 కోట్లతో కొత్త విమానాశ్రయ నిర్మాణానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. రూ.8307.74 కోట్లతో హైబ్రిడ్ యాన్యుటీ-మోడ్‌లో భువనేశ్వర్ బైపాస్ నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.రాజస్థాన్‌లోని కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోటా ఎయిర్‌పోర్ట్‌కు 440.06 హెక్టార్ల భూమి, రూ.1507 కోట్ల మంజూరుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అలాగే.. ఒడిశాలో కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. రూ.8307 కోట్ల వ్యయంతో భువనేశ్వర్ రింగ్‌రోడ్డు నిర్మాణాం చేపట్టానున్నారు. కోట-బుండి గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని రూ.1507.00 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయడానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా చేసిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. భారీగా పెరిగిన వాహనాల రద్దీని క్రమబద్ధీకరించడానికి ఒడిశాలో కటక్-భువనేశ్వర్ మధ్య 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ అప్రూవల్ తెలిపిందన్నారు. ఈ ప్రాజెక్ట్ కటక్, భువనేశ్వర్, ఖోర్ధా నగరాల నుండి ట్రాఫిక్‌ను మళ్లించడం ద్వారా ఒడిశా, ఇతర తూర్పు రాష్ట్రాలకు గణనీయమైన ప్రయోజనాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ సరుకు రవాణా సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని.. అలాగే ఈ ప్రాంతంలో సామాజిక-ఆర్థిక వృద్ధిని పెంచుతుందని పేర్కొన్నారు.

# ప్రధానితో చైనా విదేశాంగ మంత్రి భేటీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** భారత పర్యటనలో ఉన్న చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీ మంగళవారం ప్రధాని మోదీతో భేటీ- అయ్యారు. అనంతరం ప్రధాని ఈ మేరకు ట్వీట్ చేశారు.వాంగ్ యీని కలవడం ఆనందంగా ఉంది. గతేడాది కజాన్‌లో జిన్‌పింగ్‌తో సమావేశమైనప్పటి నుంచి.. ఇరుదేశాల సంబంధాలు స్థిరమైన పురోగతిని సాధించాయి. పరస్పర ప్రయోజనాలు, సున్నిత అంశాలను గౌరవించడం ద్వారా ఇది సాధ్యమైంది. చైనాలోని తియాంజిన్‌లో నిర్వహించనున్న 'షాంఘై సహకార సంస్థ' శిఖరాగ్ర సదస్సు సమయంలో జిన్‌పింగ్‌తో సమావేశం కోసం ఎదురు చూస్తున్నాను. భారత్, చైనాల మధ్య స్థిరమైన, నిర్మాణాత్మక సంబంధాలు.. ప్రాంతీయ, ప్రపంచ శాంతికి, అభివృద్ధికి దోహదపడతాయని ప్రధాని మోదీ'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. చైనాలో ఆగస్టు 31, సెప్టెంబర్ 1వ తేదీల్లో జరిగే ఎస్‌సీవో సదస్సుకు ప్రధాని మోదీ హాజరవుతున్నారని అజిత్ డొభాల్ అధికారికంగా ప్రకటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అధికారిక నివాసం 7 లోక్ కల్యాణ్ మార్గ్‌లో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యిని సాదరంగా ఆహ్వానించారు. ఇది కేవలం ఒక సాధారణ టీ-సమావేశం మాత్రమే కాదు. అత్యంత కీలకమైన దౌత్య సమావేశమని చెప్పవచ్చు. రెండు దేశాల మధ్య గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ భేటీ-కి చాలా ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధానంగా 2020లో లడఖ్ గాల్వాన్ లోయ వద్ద జరిగిన ఘర్షణ తర్వాత భారత్-చైనా సంబంధాలు మారింత ఉద్రిక్తంగా మారాయి. అలాంటి సమయంలో ఇద్దరు ప్రముఖ నేతలు ఒకే టేబుల్ వద్ద కలవడం ఆసక్తికరంగా మారింది. వాంగ్ యి మూడు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చారు. ఇది భారత్-చైనా సంబంధాలలో పురోగతి సాధించే విషయమని చెప్పొచ్చు. ఈ సమావేశం సైనిక, దౌత్యపరమైన చర్చలను ముందుకు తీసుకెళ్లడం పై దృష్టి సారించింది. 2020 నుంచి రెండు వైపులా లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ వెంబడి ఉద్రిక్తతలను తగ్గించడానికి ఇరు దేశాలు కష్టపడుతున్నాయి. మోదీ, వాంగ్ యి ఈ సమ్మిట్ కోసం ఎజెండాను నిర్ణయించనున్నారు. దీంతోపాటు- రెండు దేశాల మధ్య సహకారాన్ని ఎలా బలోపేతం చేయడం, ఇటీ-వలి ద్వైపాక్షిక సంబంధాల గురించి కూడా చర్చించే అవకాశం ఉంది. ఉద్రిక్తతలను తగ్గించడానికి, సంబంధాలను బలోపేతం చేయడానికి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# ఒక్క ఫోటో వెయ్యి భావాలకు సమానం

## ఫోటో జర్నలిస్టుల సంక్షేమానికి కృషి: మంత్రి పొంగులేటి




**హైదరాబాద్, ఆగస్టు 19:** ఒక్క ఫోటో వెయ్యి భావాలను తెలియచేస్తుందని, రాష్ట్రంలో ఫోటోజర్నలిస్టుల సంక్షేమానికి వారిలో ప్రొఫెషనలిజం పెంపొందించేందుకు చర్యలు చేపడుతామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలలో విజేతలకు నేడు బహుమతి, నగదు పురస్కారం అందించే కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక, సిఎం కార్యాలయం సీపీఆర్ఓ మల్సూర్‌లు అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ప్రతీ సంవత్సరం వరల్డ్ ఫోటోగ్రఫీడేను అధికారికంగా నిర్వహించి, ఫోటో కాంపిటిషన్లలో విజేతలను నగదు బహుమతులు, మెమెంటోలను ప్రదానం చేస్తున్నామని వెల్లడించారు. సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాలన్నీ సమాచార శాఖ ఆధ్వర్యంలో గత 28 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి 5 విభాగాలకు నిర్వహించిన ఫోటో కాంపిటీషన్‌కు 94 మంది పాల్గొని 744 ఫోటోలను పంపించారని చెప్పారు. ప్రత్యేక కమిటీ విజేతలను ఎంపిక చేసిందని వివరించారు. ప్రధానంగా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, రాజీవ్ యువ వికాసం, జనరల్ అనే ఐదు విభాగాలుగా ఎంట్రీలను ఆహ్వానించి ప్రతీ విభాగానికి 8 బహుమతులను ప్రకటించామని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పోటీ-లలో పాల్గొన్న విజేతలకు నగదు , శాలువాతో పాటు- మెమెంటోను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సి.ఎస్. రామకృష్ణా రావు, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఆర్ఓ మల్సూర్‌లు అందచేశారు.

# విద్యా. ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు

- విద్యా ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు
- బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు




**వికారాబాద్,ఆగస్టు19:** కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను సైతం మోసం చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాబోయే ఏ ఎన్నికలు అయినా బీజేపీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లాలో పర్యటించారు. తేజ ఫంక్షన్ హాల్లో కార్యకర్తల సమావేశంలో పాల్గొని రాంచందర్ రావు ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని రాంచందర్ రావు ధ్వజమెత్తారు. విద్య, ఉద్యోగాల్లో మాత్రమే రిజర్వేషన్లు ఉండాలని.. రాజకీయాల్లో అవసరం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదని.. నిజంగా చిత్తశుద్ధి ఉంటే, బీసీల జాబితాలో ముస్లింలను ఎందుకు చేరుస్తున్నారని అన్నారు. బీసీలకు ఇప్పటికే బీసీ-బీ, బీసీ-ఈ, ఈబీసీ కింద రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని, రిజర్వేషన్లు విద్య, ఉద్యోగాల్లో మాత్రమే ఉండాలని... రాజకీయాల్లో మాత్రం ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. మతం ఆధారంగా రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయంగా తెలంగాణలోని ప్రజలు నమ్మకంతో బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు రాంచందర్ రావు. రైతు బంధు నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షలాది మంది రైతులకు ఏ ఒక్కసారి ఆపకుండా పీఎం కిసాన్ యోజన నిధులు జమ చేస్తున్నారని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ డబ్బులు కూడా ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రాంచందర్ రావు దిశానిర్దేశర చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం సిగ్గుచేటని అన్నారు రామచందర్ రావు. నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం ఇప్పటికే 12 లక్షల కోట్లను కేటాయించిందని.. తెలంగాణ అభివృద్ధి కోసం డబుల్ ఇంజిన్ సర్కారు అవసరమని అన్నారు.ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రజల ఇళ్లకు వెళ్లి కేంద్రం చేస్తున్న అభివృద్ధి పనులు వివరించాలని అన్నారు.

# ఎన్టీఆర్ కుటుంబంలో విషాదం

## జయకృష్ణ భార్య పద్మజ మృతి
## నివాళి అర్పించిన చంద్రబాబు తదితరులు





**హైదరాబాద్,ఆగస్టు19(ఆర్ఎన్ఎం):** నందమూరి వారి ఇంట విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తనయుడు నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ మరణించారు. మంగళవారం ఉదయం ఆమె మరణించారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు పద్మజ స్వయాన సోదరి అవుతారు. పద్మజ మరణ వార్త విని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు- ఆయన కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. నందమూరి ఫ్యామిలీకి చెందిన వారంతా ఒకొక్కరుగా జయకృష్ణ నివాసానికి చేరుకొంన్నారు. నందమూరి పద్మజ భౌతికకాయానికి ఏపీ సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. ఎన్టీఆర్ పెద్ద కుమారుడు నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ అనారోగ్యంతో బాధపడుతూ ఉదయం కన్నుమూశారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని జయకృష్ణ నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు.. పద్మజ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మా పెళ్లి విషయంలో జయకృష్ణ, పద్మజ పెద్ద దిక్కుగా ఉండి అన్నీ చూసుకున్నారు. ఇంట్లో అందరూ యంగ్‌స్టర్స్‌గా ఉంటే మా అత్తగారి తర్వాత ఆవిడే కుటుంబ పెద్దగా అందరితో కలుపుగోలుగా ఉండేవారు. అనారోగ్యంతో ఆమె మృతి చెందడం చాలా బాధేస్తోంది. అందరికంటే జయకృష్ణ గారికి తీరని లోటు-. ఎన్టీఆర్ కుటుంబంలో మొదట నాకు పరిచయం జయకృష్ణగారితోనే. నేను సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్నప్పుడు.. ఎగ్జిబిటర్‌గా ఆయన నా దగ్గరికి వచ్చే వారు. ఆ తర్వాత ఎన్టీఆర్ గారిని కలవడం.. అవన్నీ జరిగాయి. అన్ని విషయాలు ముందుండి ఆలోచించింది జయకృష్ణే. ఆయన కుటుంబానికి అందరం అండగా ఉంటాం అని చంద్రబాబు తెలిపారు. మంత్రి నారాలోకేశ్, భువనేశ్వరి, బాలకృష్ణ ఇక కటుంబ సభ్యులంతా నివాళి అర్పించారు.

# ఆరువేల విద్యార్థి వీసాల రద్దు

**వాషింగ్టన్, ఆగస్ట్ 19:** సుమారు 6,000కు పైగా విద్యార్థుల వీసాలను అమెరికా విదేశాంగశాఖ రద్దు చేసినట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వలసచట్టం అమలు మరియు జాతీయ భద్రతా ఇబ్బందులను తగ్గించడం వంటి ప్రయత్నాల్లో భాగంగా వీసా రద్దు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. తీవ్రమైన నేరాలు, ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలు సహా అమెరికా చట్టాలను ఉల్లంఘించడం, ఎక్కువకాలం దేశంలో ఉండటం వంటి కారణాలతో ఈ వీసాలను తిరస్కరించినట్లు సమాచారం. ఫాక్స్ న్యూస్ కథనం ప్రకారం.. స్టేట్ డిపార్ట్‌మెంట్ 6,000 కంటే ఎక్కువ మంది విద్యార్థుల వీసాలను రద్దు చేసిందని ఫాక్స్ న్యూస్ కథనాన్ని మేము ధృవీకరించాము. వాటిలో అధిక భాగం దాడి, దోపిడీ, మద్యం లేదా మాదకద్రవ్యాలను వినియోగించి వాహనాలు నడపడం (డియుఐ), ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం వంటివి ఉన్నాయి' అని ఆ అధికారి చెప్పారు. మొత్తం ర్దదైన వీసాల్లో మూడింట రెండొంతులు నేరాలకు సంబంధించినవని అన్నారు. ఆ 6,000 వీసాల్లో సుమారు 4,000 సందర్శకుల చట్టాన్ని ఉల్లంఘించాయని ఆ అధికారి తెలిపారు. ఉగ్రవాదం మరియు భద్రతా కారణాలకు సంబంధించిన ఇమ్మిగ్రేషన్ మరియు జాతీయ భద్రతా చట్టంలోని విభాగాన్ని ఉటంకిస్తూ.. స్వల్ప సంఖ్య అయినప్పటికీ గణనీయంగా 200 నుండి 300 మధ్య వీసాలు ఐఎన్ఎ 3బి కింద రద్దు చేసినట్లు తెలిపారు. వీసాలు రద్దు చేయబడిన విద్యార్థులు ఏ దేశాలకు చెందినవారు, వారు ఇప్పటికీ అమెరికాలోనే ఉన్నారా అన్న వివరాలను ఆ అధికారి వెల్లడించలేదు.

# కాంగోలో కిరాతకం

## కత్తులు, గొడ్డళ్లతో 52మంది నరికివేత



**కాంగో, ఆగస్ట్ 19:** ఆఫ్రికా దేశమైన కాంగోలో ఇస్లామిక్ స్టేట్ మద్దతు కలిగిన తిరుగుబాటుదారులు రెచ్చిపోయారు. కత్తులు, గొడ్డళ్లతో 52 మందిని నరికి చంపేశారు. ఈవిషయాన్ని స్థానిక అధికారులు తెలిపారు. కాంగో దళాల చేతిలో ఓటమి పాలవడంతో రగిలిపోయిన అలైట్ డెమోక్రటిక్ ఫోర్సెస్ (ఏడీఎఫ్) సభ్యులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని అక్కడి అధికారి తెలిపారు. బెని, లుబెరో ప్రాంతాల్లోని పౌరులపై ఏడీఎఫ్ తిరుగుబాటుదారులు దాడికి పాల్పడినట్లు వెల్లడించారు. నిద్రపోతున్న ప్రజలను లేపి.. తాళ్లతో చేతులు కట్టి కత్తులు, గొడ్డళ్లతో అతికిరాతకంగా నరికి చంపారన్నారు. మెలియా గ్రామంలోనే దాదాపు 30 మంది ప్రాణాలు తీశారన్నారు. ఎనిమిది మంది మహిళలు, ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం 52 మంది ప్రాణాలు కోల్పోయినట్లు- వివరించారు. ఇళ్లకు కూడా నిప్పంటించారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఇటీవల ఓ క్యాథలిక్ చర్చి ప్రాంగణంలో తిరుగుబాటు దారులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇస్లామిక్ స్టేట్‌తో ముడిపడి ఉన్న తిరుగుబాటు- సంస్థ ఏడీఎఫ్. ఈ సంస్థ ఉగాండా, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. పౌరులే లక్ష్యంగా కొన్నేళ్లుగా దాడులకు పాల్పడుతోంది. 2013 నుంచి ఇప్పటివరకు దాదాపు 6వేల మందికి పైగా బలిగొన్నట్లు- నివేదికలు ఉన్నాయి. ఏడీఎఫ్‌పై అమెరికా, ఐరాస భద్రతామండలిలు ఆంక్షలు విధించాయి.



# తక్షణమే కేబుల్ వైర్లు కట్ చేయండి

## ప్రమాదకారక కేబుళ్లను లేకుండా చూడాలి : డిప్యూటీ సిఎం ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 19:** విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇటీవల రాష్ట్రంలో పలుచోట్ల టీవీ, ఇంటర్నెట్ కేబుళ్ల (వైర్లు) ఏర్పాటులో నిర్లక్ష్యంతో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. తాజాగా హైదరాబాద్ రామంతాపూర్‌లో ఐదుగురి మృతికి రోడ్డుకు అడ్డంగా లాగిన కేబుల్ తెగి విద్యుత్‌లైనుపై పడటమే కారణమని విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీంతో మంగళవారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో భట్టి సమీక్షా నిర్వహించారు. అనుమతులు లేకుండా ఎలాంటి విద్యుత్ కనెక్షన్లు ఉన్నా వెంటనే తొలగించాలన్నారు. కేబుల్ వైర్లు తొలగింపునకు ఏడాది సమయం ఇచ్చినా ఆపరేటర్లు స్పందించలేదన్నారు. వారి నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అధికారులతో సమీక్షించిన భట్టి వరుస ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు కారకంగా ఉన్న కేబుల్ వైర్లను కట్ చేయాలన్నారు.

# తెలంగాణ యూరియా ఇవ్వండి

## టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, ఆగస్టు 19:** తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా ఇవ్వకుండా కేంద్రం దోబూచులాడుతోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని బద్నాం చేసే ప్రయత్నం కేంద్రం ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాపై హైదరాబాద్‌లోని గాంధీ భవన్ వేదికగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్రం సవితి తల్లిలా వ్యవహరిస్తోందంటూ ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా కోసం తమ పార్టీ ఎంపీలు పార్లమెంట్ వద్ద ఆందోళన చేస్తున్నారన్నారు. పార్టీ ఎంపీల ఆందోళనకు ప్రియాంక గాంధీ కూడా మద్దతు పలికారని గుర్తు చేశారు. యూరియా కోసం రైతులు రహదారి పైకి వచ్చి ఆందోళన చేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా వాటా ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియాను కేంద్రం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూరియా కోసం రైతులు ఆందోళన చేస్తుంటే బిజెపి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి బండి సంజయ్ కి ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. యూరియా కోసం సిఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ రాశారని తెలియజేశారు. బిజెపి, బిఆర్ఎస్ లోపాయపాకారి ఒప్పందంతో యూరియాను అడ్డుకుంటున్నాయని, కాంగ్రెస్ అభాసుపాలు చేయాలని బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

# కలచివేస్తున్న వరుస ఘటనలు

## నగరంలో శాంతిభద్రతలపై కేటీఆర్ ఆందోళన



**హైదరాబాద్, ఆగస్ట్ 19:** హైదరాబాద్‌లో శాంతిభద్రతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం వారం రోజుల్లోనే రెండు పెద్ద సంఘటనలు చోటు చేసుకోవడం పట్ల ధ్వజమెత్తారు. పగటిపూట నగరంలోని జ్యువెలరీ షాపులో గన్‌పాయింట్ దోపిడీ జరగడం, కూకట్‌పల్లిలో 12 ఏండ్ల బాలికను దారుణంగా హత్య చేయడం ప్రజలలో భయాందోళనలు కలిగించాయన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా భద్రతకు ముప్పు పొంచి ఉందని.. శాంతిభద్రతలపై ప్రభుత్వం కనీస దృష్టి సారించడం లేదంటూ మండిపడ్డారు. సమర్థవంతమైన తెలంగాణ పోలీసులను రాజకీయ కక్ష సాధింపులకు వాడుకోవడం వల్లే ఈ దుస్థితి వచ్చిందని విమర్శించారు. ప్రజలకు భద్రత కావాలి కానీ భయం కాదన్నారు.

# 40 అంతస్థుల భారీ రాకెట్ నిర్మాణం

## ఇస్రో ఛైర్మన్ నారాయణన్ వెల్లడి



**హైదరాబాద్, ఆగస్టు 19:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో కీలక ముందడుగు వేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఏకంగా 40 అంతస్తుల భవనమంత భారీ రాకెట్ నిర్మించే పనిలో నిమగ్నమైనట్లు- ఆ సంస్థ ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం లో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ ఏడాది నావిక్ ఉపగ్రహం, ఎన్1 రాకెట్ ప్రయోగం, అమెరికాకు చెందిన 6,500 కిలోల బరువైన కమ్యునికేషన్ శాటిలైట్‌ను కక్ష్యలోకి చేర్చడం వంటి ప్రాజెక్టులు చేపట్టనుందన్నారు. అబ్దుల్ కలామ్ జీ తయారు చేసిన తొలిరాకెట్ 17 టన్నుల లిఫ్ట్‌ఆఫ్ బరువుతో.. 35 కిలోల ఉపగ్రహాన్ని దిగువ భూకక్ష్యకు చేర్చింది. కానీ, నేడు 75,000 కిలోల బరువైన పేలోడ్‌ను దిగువ భూకక్ష్యకు చేర్చడంపై పనిచేస్తున్నాం. అందుకు అవసరమైన రాకెట్ 40 అంతస్తుల భవనం అంత ఎత్తు ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌కు కక్ష్యలో 55 ఉపగ్రహాలు ఉన్నాయని చెప్పారు. వచ్చే మూడు లేదా నాలుగేళ్లలో వీటి సంఖ్య మూడు లేదా నాలుగు రెట్లు- పెరగనుందన్నారు. ఇస్రో ప్రస్తుతం టెక్నాలజీ డెమానిస్ట్రేషన్ శాటిలైట్ (టీడీఎస్), నౌకాదళం కోసం సిద్ధం చేసిన జీశాట్-7ఆర్ ప్రయోగించనుంది. ఇది ఇప్పటికే కక్ష్యలో ఉన్న జీశాట్-7 (రుక్మిణి) స్థానాన్ని భర్తీ చేయనుంది. ఉస్మానియాలో జరిగిన స్నాతకోత్సవంలో నారాయణన్‌కు గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు. భారత అంతరిక్ష కార్యక్రమానికి ఆయన చేసిన సేవలకు గాను ఈ పురస్కారం లభించింది. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా దీనిని అందుకొన్నారు.

## సంపాదకీయం





# కేంద్రం యూరియా రాజకీయం!

యూరియా కొరత,సరఫరాపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. బిజెపినేతలు కూడా సమస్యను పరిష్కరించేందుకు సాయం చేయకుండా ఎదురుదాడి చేస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు పొలాలు వదిలి క్యూలో నిలబడి పోరాటం చేస్తున్నారు. చాలాకాలం తరవాత మళ్లీ యూరియా కోసం క్యూలు కడుతున్నారు. ఇది స్థానిక బిజెపి నేతలకు కనిపించక పోవడం దారుణం. సమస్యలను తెలుసుకుని వారధిగా నిలవాల్సిన స్థానిక బిజెపి నేతలు రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. వీరు ప్రజలకోసం పాలిస్తున్నారా లేక,విపక్ష పార్టీలను వేధించేందుకు పాలిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంట్ వేదికగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోక పోవడం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగానే చూడాలి. యూరియా కోసం పార్లమెంట్ ఎదుట రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోని కేంద్రం తీరు క్షంతవ్యం కాదు. ఇది రైతులను మోసించడమే తప్ప మరోటి కాదు. వ్యవసాయరంగంపై సరైన అవగాహన లేని పాలకుల తీరుకారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా ఎంత ఇచ్చాం..ఎంత అవసరం అన్నది కూడా తెలియకుండా విమర్శలతో కాలం గడిపితే నష్టపోయేది రైతులే అని తెలుసుకోవాలి. రైతులకు అసవరమైన ఎరువులు,పురుగుమందులు, విత్తనాల కోసం రోడ్డెక్కకుండా చూడడం ప్రథమం. ఇవి కూడా చేయకుండా కల్లబొల్లి కబుర్లతో కాలం గడిపస్తున్నారు. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాల ఎరువుల కేటాయింపులకు కోతలు విధించిందని ఆరోపిస్తున్నారు. ఏటేటా ఐదు నుంచి పది శాతం ఎరువుల వినియోగం పెరుగుతున్నది. దీనిని తగ్గించడానికి ముందు కార్యాచరణ అవసరం. రైతుల్లో చైతన్యం తీసుకుని రావాలి. అలాగే రైతులకు అవసరమైన సేంద్రియ ఎరువులను సిద్ధం చేయాలి. అలాగే సేంద్రియ ఎరువుల ఉత్పత్తిని పెద్ద ఎత్తున చేపట్టాలి. ఇవేవీ చేయకుండా యూరియా కోటాను ఈ మేరకు కుదించడం సరికాదు. కేంద్రం కేటాయింపులు పెంచాల్సిందిపోయి కుదించడటం సేద్యాన్ని, రైతులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడమే కాగలదు. ఖరీఫ్ రైతుకు అదనకు అవసరమైన యూరియా పుట్టని దుస్థితి దాపురించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణం. మరోవైపు ఎరువులపై రైతులకు ఇచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులను తగ్గిస్తూ వస్తోంది. పర్యావరణం, ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమే. ఇందుకు ఎరువుల వాడకాన్ని తగ్గించాలి. కానీ అందుకు తగినకార్యాచర ఒకటి తయారు కావాలి. రైతులకు సేంద్రియ ఎరువులు అందుబాటులోకి తీసుకుని రావాలి. ఇవేవి చేయకుండా అమ్మకాలపై ఆంక్షలు పెట్టడం సరికాదు. గతేడాది పదిశాతం కేటాయింపులు తగ్గించిందని ఎపి రైతులు వాపోతున్నారు. ఆంధ్రా రాష్ట్రంలో నిరుడు 39 లక్షల టన్నుల అమ్మకాలు జరగ్గా 35 లక్షల టన్నులకు ఈ ఏడాది కేటాయింపులు కుదించబడ్డాయి. నాలుగు లక్షల టన్నులు తగ్గిపోయాయి. కేంద్రం ఎరువుల కేటాయింపులను తగ్గిస్తే మారు మాట్లాడకుండా కూటమి నేతలు భారాన్ని రైతులపైకి నెట్టేసారు. కేంద్ర మంత్రులు, ఎన్‌డిఎ ఎంపిలు ప్రధాని మోడీని మాటమాత్రం అడగడం లేదు. వ్యవసాయ రాష్ట్రాలైన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌కు, ఇక్కడి రైతాంగానికి మోడీ ప్రభుత్వం అన్యాయం తలపెట్టినా కూటమి నేతలు, బిజెపి నేతలు, కేంద్రమంత్రులు చోద్యంచూస్తున్నారు. 2024 ఖరీఫ్‌లో ఎ.పి. యూరియా వినియోగం 6.32 లక్షల టన్నులు కాగా 2025లో 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గింది. నెలనెలా కేటాయింపులు, వచ్చినది చూస్తే కోత ఇంకా ఎక్కువే. ఉదాహరణకు జులైలో 3.05 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 2.85 లక్షల టన్నులే వచ్చాయి. ఈ కోతలు ఒక వైపు కొనసాగుతుండగా, గతేడాది ఖరీఫ్‌లో ఎప్పటి కంటే నైరుతి రుతుపవనాలు ఈ మారు మే 26న రాష్ట్రంలోకి ప్రవేశించడంతో సీజన్ నెల రోజులు ముందుకొచ్చింది. రాయలసీమ, మరికొన్ని ప్రాంతాల్లో రైతులు ముందస్తుగా పంటలు సాగు చేయడంతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ వచ్చింది. ధరలు, తెగుళ్లు, నీటి సదుపాయం ఇత్యాది కారణాలతో రైతులు పంటలను మారుస్తున్నారు. యూరియా డిమాండ్‌కు పంటల సరళిలో చోటు- చేసుకున్న మార్పులు కొంత వరకు కారణం. కేంద్రం కోతలను మేనేజ్ చేసే పనిలో వ్యవసాయశాఖ తలమునకలై ఈ పరిస్థితులను అంచనా వేయలేకపోయింది. ఇవన్నీ కలిసి ఖరీఫ్ రైతును ఎరువుల కోసం రోడ్డెక్కేలా చేన్నాయి. ఎరువులు అందుబాటులో ఉన్నాయని కొరత లేదని ప్రభుత్వం ఎంతగా మభ్యపెట్టాలని ప్రయత్నించినా ఆ ప్రచారంలో నిజం లేదనడానికి పెద్ద పెద్ద క్యూలైన్లలో గంటల కొలది పడిగాపులు పడుతున్న అన్నదాత అవస్థలు కళ్లకుకడుతున్నాయి. సగం జిల్లాల్లో యూరియా, డిఎపి లభ్యత అవసరం కంటే తక్కువగా ఉందని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వ లెక్కల్లో పొంతన లేకుండా మాట్లాడుతోంది. మార్క్‌ఫెడ్ వద్ద బఫర్ స్టాక్ అంటున్నా ఎటు తరలుతున్నాయో తెలీదు. ఇదే అదనుగా ప్రైవేటు డీలర్లు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారు. వేరే ఎరువుకు లింక్ పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వమే పెద్ద ఎత్తున నానో ఎరువులను అంటగట్టడంతో వాటిని వదిలించు కునేందుకు తంటాలు పడుతున్నారు. క్షణాల్లో సమాచారం అందించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాట్సాప్, రియల్ -టైం గవర్నెన్స్‌లు, డాష్ బోర్డులు రైతుల యూరియా కష్టాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నాయో ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికే తెలియాలి. రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయశాఖతో పని చేయించాలి. తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు ఎంపిలు ఆరోపించారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ- ఛైర్మన్ క్రితీ ఆజాద్‌ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు- చెప్పారు. కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు ఆరోపించారు.

### ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా

# జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి



- ఖరారు చేసిన విపక్ష నేతలు
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటన
- సుదర్శన్‌రెడ్డి స్వస్థలం రంగారెడ్డి జిల్లా

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 19:** ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్థిని పోటీకి నిలపాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ఈ మేరకు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన విశ్రాంత జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి పేరును ఇండియా కూటమి మంగళవారం ఖరారు చేసింది. జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి.. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పని చేశారు. 2007 నుంచి 2011 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి విధులు నిర్వహించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా సైతం ఆయన పని చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. ఉప రాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని మోదీ ప్రభుత్వంలోని పలువురు కేంద్ర మంత్రులు పిలుపునివ్వగా, ఇండియా కూటమి నీళ్లు చల్లింది. ఆ క్రమంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును తెరపైకి తీసుకువచ్చింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో దక్షిణాదికి ప్రాతినిధ్యం కల్పిస్తున్నట్లు సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. ఇండియా కూటమి సైతం ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన వ్యక్తినే ఎంపిక చేయాలని భావించింది. అందులోభాగంగా తెలంగాణకు చెందిన జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును ఎవరూ ఊహించని విధంగా తెరపైకి తీసుకు వచ్చింది. మంగళవారం న్యూఢిల్లీలో ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాల పార్టీల నేతలు సమావేశమయ్యారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిలపాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు ఇండియా కూటమి నుంచి డీఎంకే ఎంపీ తిరుచ్చి శివను రంగంలోకి దింపుతారంటూ ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ అకస్మాతుగా రాజీనామా చేశారు. అనారోగ్య కారణంగానే తాను ఈ పదవి నుంచి తప్పుకుంటున్నట్లు- ఆయన ప్రకటించారు. కానీ ఆయనకు ఇంకా రెండేళ్లకు పైగా పదవి కాలం ఉన్నప్పటికీ ఎందుకు రాజీనామా చేశారంటూ మోదీ ప్రభుత్వంపై ఇండియా కూటమిలోని పలు రాజకీయ పార్టీల నేతలు విమర్శలు సంధించారు. ఇక జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేయడంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఇక ఎన్డీయే కూటమి అభ్యర్థిగా బరిలో దిగుతారంటూ.. పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. అయినా చివరకు ఆ పదవి ప్రస్తుత మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ వరించింది. దీంతో ఆయన ఉప రాష్ట్రపతి పదవికి నామినేషన్ దాఖలు చేయనున్నారు. అయితే ప్రభుత్వంలో అత్యున్నత స్థాయి పదవులకు వివిధ రాష్ట్రాల గవర్నర్లను ఎన్డీయే ఎంపిక చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాష్ట్రపతిగా ద్రౌపది ముర్మతోపాటు- ఇటీవల ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీప్ దన్‌ఖన్ సైతం ఈ పదవి చేపట్టేముందు గవర్నర్‌గా విధులు నిర్వహించిన సంగతి తెలిసిందే. అలాగే సీపీ రాధాకృష్ణను సైతం మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఈ క్రమంలో దక్షిణ్యాదికే చెందిన మాజీ సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడం ద్వారా ఇండియా కూటమి అధికారెన్‌డిఎకు షాక్ ఇచ్చింది.

# మరాఠా యోధుడి ఖడ్గం సేకరణ



**ముంబయి, ఆగస్ట్ 19:** 17-18 శతాబ్దాల మధ్యకాలంలో మరాఠా సామ్రాజ్యాన్ని దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించిన యోధుడు ఒకటో రఘుజి భోంస్లేకి చెందిన ఖడ్గాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం సేకరించింది. లండన్‌లో జరిగిన ఒక వేలంపాటలో చేజిక్కించుకున్న ఈ ఖడ్గాన్ని ముంబయికి తీసుకొచ్చారు. ఇది దేశ వారసత్వ సంపదను పునరుద్ధరించేందుకు ఉద్దేశించిన చర్య అని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. ఖడ్గాన్ని పి.ఎల్.దేశ్‌పాండే అకాడమీలో భద్రపరిచామని, సాంస్కృతిక శాఖ మంత్రి అశీశ్ షెలార్ అన్నారు. ఈ ఖడ్గాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లేందుకు ఒక బైక్ ర్యాలీ నిర్వహించాలని ముందు నిర్ణయించారు కానీ భారీ వర్షాల కారణంగా దాన్ని రద్దు చేశారు. ఛత్రపతి షాహు మహారాజ్‌కు సేనాపతిగా పనిచేసిన రఘుజీ భోంస్లే నాగ్‌పుర్ సామ్రాజ్య స్థాపకునిగా ప్రసిద్ధుడు. ఆయన మరాఠా సామ్రాజ్యాన్ని బెంగాల్, ఒడిశా తదితర ప్రాంతాలకు విస్తరించారు.

### యూరియా రాజకీయంపై

# తెలంగాణ ఎంపీల ఆందోళన

పార్లమెంట్ ముందు నిరసన ప్రదర్శన



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 19:** తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్యను పరిష్కరించాలంటూ పార్లమెంట్ ఆవరణలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఆందోళనకు దిగారు. వారితోపాటు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ నిరసనలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులపై వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన యూరియాను సరఫరా చేయకుండా తెలంగాణ రైతాంగాన్ని ఇబ్బంది పెడుతున్నారని ఎంపీలు మండిపడ్డారు. యూరియాను భాజపా పాలిత రాష్ట్రాలకు దారి మళ్లిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. యూరియా పంపిణీ విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతోందని విమర్శించారు కాంగ్రెస్ ఎంపీలు. మంగళవారం పార్లమెంటు ఆవరణలో యూరియా కొరతపై మాట్లాడారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. తెలంగాణపై వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు ఎంపీలు మల్లురవి, గడ్డం వంశీకృష్ణ. తెలంగాణపై కేంద్ర వైఖరికి నిరసనగా పార్లమెంటు ఆవరణలో ఆందోళనకు దిగారు తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ క్రితీ ఆజాద్‌ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు చెప్పారు. మంగళవారం జీరో అవర్‌లో దీనిపై ప్రశ్నించనున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు- ఆరోపించారు.

### ఫలించిన తెలంగాణ ప్రభుత్వ ఒత్తిడి..

# కాంగ్రెస్ ఎంపీల పోరాటం!

50 వేల మెట్రిక్ టన్నులు కేటాయించడానికి కేంద్రం హామీ

**హైదరాబాద్, ఆగస్టు 19:** తెలంగాణ ఎదుర్కొంటున్న యూరియా కొరత సమస్యను పరిష్కరించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై చేసిన ఒత్తిడి.. కాంగ్రెస్ ఎంపీల పోరాటం ఫలించింది. తక్షణమే 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపునకు కేంద్రం హామీ ఇచ్చింది. గుజరాత్, కర్ణాటక నుంచి తక్షణమే తెలంగాణకు యూరియా తరలించాలని ఆదేశాలిచ్చింది. కేంద్రం స్పందన నేపథ్యంలో ఇటు వారం రోజుల్లో తెలంగాణకు యూరియా వస్తుందన్న మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వెల్లడించారు. అంతకుముందు పార్లమెంటు ఆవరణలో రెండు రోజులుగా తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఆందోళన నిర్వహించిన సంగతి తెలిసిందే. కేంద్రం తెలంగాణకు 8 లక్షల టన్నుల యూరియా ఇస్తామని చెప్పి, కేవలం 5 లక్షల 32 వేల టన్నులు మాత్రమే ఇచ్చిందని ఆరోపించారు. ఇంకా సుమారు 3 లక్షల టన్నుల యూరియా ఇవ్వాల్సి ఉందని, ఈ కొరత వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు.



# మద్యంమత్తులో ఆటో డ్రైవర్ దురాగతం

తనిఖీ చేస్తున్న మహిళా కానిస్టేబుల్‌ను ఈడ్చుకెళ్లిన డ్రైవర్

**ముంబై, ఆగస్ట్ 19:** మహారాష్ట్రలో దారుణ ఘటన వెలుగు చూసింది. మద్యం మత్తులో ఓ ఆటో డ్రైవర్ డ్యూటీలో ఉన్న మహిళా ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను దాదాపు 120 మీటర్లు ఈడ్చుకెళ్లాడు. ఈ ఘటన సతారా జిల్లాలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. వివరాల్లోకి వెళితే.. సతారా నగరంలోని ఓ కూడలి వద్ద సోమవారం ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో అటుగా వచ్చిన ఓ ఆటోని డ్యూటీలో ఉన్న మహిళా కానిస్టేబుల్ భాగ్యశ్రీ జాదవ్ ఆపింది. అయితే, ఆటో డ్రైవర్ మద్యం మత్తులో ఉండటంతో ఫైన్ తప్పించుకునేందుకు ఆపకుండా ముందుకు పోనిచ్చాడు. దీంతో సదరు మహిళా కానిస్టేబుల్ ఆటోకు అడ్డుపడింది. అయినా లెక్క చేయకుండా డ్రైవర్ ఆమెను ఢీకొట్టి అలాగే ఈడ్చుకుంటూ వెళ్లాడు. అప్రమత్తమైన స్థానికులు ఆటోను వెంబడించి ఆపారు. అనంతరం డ్రైవర్‌ను పట్టుకుని చితకబాది పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనలో మహిళా కానిస్టేబుల్‌కు స్వల్ప గాయాలైనట్లు తెలిసింది. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డ్రైవర్‌ను దేవరాజ్ కాలేగా గుర్తించారు. ఇందుకు సంబంధించిన దృష్యాలు వైరల్ అవుతున్నాయి.

# బ్రిటన్‌లో సిక్కుల ఊచకోత

**లండన్, ఆగస్ట్ 19:** బ్రిటన్‌లో ఇద్దరు వ్యక్తులపై జాత్యహంకార దాడి ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. శిరోమణి అకాలీదళ్‌కు నాయకత్వం వహిస్తున్న సుఖ్‌బీర్ సింగ్ బాదల్ వివరాల ప్రకారం.. యూకేలోని వోల్వర్‌హాంప్టన్ రైల్వేస్టేషన్ వద్ద ఈనెల 15న ఈ ఘటన జరిగింది. ఇద్దరు సిక్కు వ్యక్తులపై ముగ్గురు యువకులు దాడి చేశారు. ఈ జాత్యహంకార దాడిని తాను పూర్తిగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా యూకేలోని సిక్కు ప్రవాసుల భద్రత గురించి అధికార ప్రభుత్వం వద్ద లేవనెత్తాలని విదేశాంగ మంత్రి జైశంకర్‌ను ఆయన కోరారు. బాధితులకు న్యాయం చేయాలని అక్కడి పోలీసులను అభ్యర్థించారు. ఇలాంటి ప్రవర్తనను సహించేది లేదని పోలీసులు హెచ్చరించారు. ఈ ఘటనకు సంబంధించిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నామని, దీనిపై విచారణ కొనసాగుతుందన్నారు. అయితే, ఆ తర్వాత బెయిల్‌పై నిందితులు విడుదలైనట్లు- తెలుస్తోంది. యూకే ఎంపీ సురీనా బ్రాకెన్‌రిడ్జ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఘటనకు సంబంధించిన నివేదికలను తనకు అందజేయాలని పోలీసులను ఆదేశించారు. ఈసందర్భంగా వోల్వర్‌హాంప్టన్‌లోని ప్రజలంతా ఐక్యంగా ఉండాలని ఎంపీ పిలుపునిచ్చారు.

# ప్రతి నిర్ణయం పేదల కోసమే



మొదటి పేజీ తరువాయి

చేపట్టింది. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 13,40,697 బంగారు కుటుంబాలను 1,41,977 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "పేదరిక నిర్మూలన ఎన్టీఆర్ సిద్ధాంతం. సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్లు అని భావించే సిద్ధాంతాన్ని బలంగా నమ్మి పరిపాలన చేస్తున్నాం. అందుకే ప్రతినిత్యం పేదల కోసమే ఆలోచన చేస్తున్నాం. పేదల అభ్యున్నతికే నిర్ణయాలు తీసుకుంటున్నాం. ఆర్థిక సంస్కరణలతో సంపద వచ్చింది. ఇప్పుడు సమాజంలో అసమానతలు తగ్గించాల్సిన అవసరం ఉంది. అందుకే పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించాం. రాష్ట్ర వ్యాప్తంగా 1.69 కోట్ల కుటుంబాలు ఉన్నాయి.. సాయం కోరే పేద కుటుంబాలు 21 లక్షలు ఉన్నాయి. మార్గదర్శుల ఎంపికలో ఎలాంటి బలవంతం లేకుండా.. పూర్తి స్వచ్ఛంధంగానే ఈ కార్యక్రమాన్ని చేపడతున్నాం. సేవ చేయడానికి ఒక్కొక్కరు ఒక్కో మార్గాన్ని ఎంచుకుంటారు. ఇటీవలే ఓ అజ్ఞాత భక్తుడు తాను స్థాపించిన కంపెనీ ద్వారా వచ్చిన సంపాదన నుంచి రూ. 140 కోట్ల విలువైన 121 కేజీల బంగారాన్ని తిరుమల వెంకన్నకు ఇచ్చారు. ఇంత భారీ ఎత్తున విరాళం ఇచ్చినా.. తన పేరు బయటకు తీసుకురావద్దని కోరారు. ఇలా కొంత మంది తమకు తోచిన రీతిలో సేవ కార్యక్రమాలు చేస్తూ ఉంటారు. ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా.. రాని తృప్తి, సంతృప్తి పేదలకు సేవ చేసినా.. సాయం చేసినా కలుగుతుంది." అని పేర్కొన్నారు. "నేను కూడా మార్గదర్శినే. కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. సీఎంగా, పార్టీ అధ్యక్షుడిగా ఎంత బిజీగా ఉన్నా... దత్తత తీసుకున్న కుటుంబాలకు సమయం కేటాయిస్తా. మార్గదర్శులు ఇచ్చే చేయూతను బంగారు కుటుంబాలు అందిపుచ్చుకోవాలి. అభివృద్ధి చెందాలి. సద్వినియోగం చేసుకోవాలి. అలాగే సమాజం ఇచ్చిన సహకారంతో ఎదిగిన వారు సమాజానికి తిరిగివ్వాలని మార్గదర్శులు కూడా ఆలోచించాలి. మార్గదర్శులు డబ్బులిచ్చి సాయం చేయడంతో సరిపెట్టకుండా... బంగారు కుటుంబాలకు భరోసాగా ఉండాలి. భూమి మీద ఎవరూ శాశ్వతం కాదు. వెళ్లేటప్పుడు ఏం తీసుకెళ్లలేరు. మానవత్వం ఉన్న మనుషులుగా బతకాలి. చనిపోయిన తర్వాత కూడా మనల్ని గుర్తు పెట్టుకునే పనులు చేయాలి. డొక్కా సీతమ్మ అంటే పేదల పెన్నిధి. అన్నదాతగా ఇప్పటికీ ప్రజల్లో గుర్తుండిపోయారు. మంచి కార్యక్రమం చేస్తే చరిత్ర గుర్తు పెట్టుకుంటుంది. అందుకే సమాజం కోసం పని చేయాలని కోరుతున్నాను. పీ4 అమలు విషయంలో ఇకపై ప్రతి రోజూ మానిటరింగ్ ఉంటుంది... మూడు నెలలకోసారి సమీక్ష ఉంటుంది" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "పేదలకు సేవ చేయాలన్నా... సంక్షేమం అందించాలన్నా... సంపద సృష్టించాలి. ఆదాయాన్ని తీసుకురావాలి. పేదలకు మేలు చేయాలనే మనస్సు ఉండాలి. అప్పుడే సంక్షేమం అందివ్వగలం. ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా పెద్ద ఎత్తన సంక్షేమం అమలు చేస్తున్నాం. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం అందిస్తున్నాం. సంపదను సృష్టికి కృషి చేస్తున్నాం. సంపద సృష్టించి.. ఆ సంపదను పేదలకు ఇచ్చే ప్రభుత్వం మాది. ఈ నెలలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. ప్రతి నెలా ఇచ్చే పెన్షన్లు ఇచ్చాం, అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేశాం. తల్లికి వందనం పథకాన్ని ఈ నెలలోనే అమలు చేశాం. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అమలు చేశాం. ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం అందుబాటులోకి తెచ్చాం. ఆడబిడ్డలకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చేలా చేశాం. ఆడబిడ్డలతో సహా ప్రతి ఒక్కరూ ఏదోక పని చేయాలి...ఉద్యోగం, ఉపాధి పొందాలి. ఉపాధి నిమిత్తం వెళ్లే ఆడబిడ్డలకు స్త్రీ శక్తి పథకం ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ధరలు పెరిగాయని మళ్లీ కొందరు కట్టెల పొయ్యి వాడారు. అందుకే మహిళల కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఇలాంటి ఎన్నో పథకాలు పేదలకు అందించాలంటే దూరదృష్టి కావాలి. అందుకే స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపొందించాం. విజన్ 2020 రూపొందిస్తే ఆనాడు అందరూ విమర్శించారు. కానీ ఆనాడు నేను చెప్పిన దానికంటే.. తెలంగాణ, హైదరాబాద్ ఎక్కువగా అభివృద్ధి చెందాయి. ఇప్పుడు విజన్ 2047 రూపొందించాం. 2047 పెద్ద దూరం లేదు 22 ఏళ్లు మాత్రమే ఉంది. ఈ ప్రణాళికలు నిజం కావాలంటే... ప్రభుత్వాల్లో కంటిన్యూటీ ఉండాలి. ప్రస్తుతం హెచ్‌సీఎల్ వంటి సంస్థ గన్నవరంలో 5 వేల మందికి ఉపాధి కల్పిస్తోంది. 2019లో ప్రభుత్వం కొనసాగిఉంటే.. మరింత మందికి ఉద్యోగాలు ఇచ్చేది..ఉపాధి చూపించేది. అందుకే అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదు" అని చంద్రబాబు చెప్పారు. "ఆరోగ్యం కోసం బెస్ట్ విధానం తీసుకురాబోతున్నాం. బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రజారోగ్య పరిరక్షణ చేపడతాం. సంజీవని పేరుతో ప్రజారోగ్య పరిరరక్షణ కార్యక్రమాన్ని చేపట్టనున్నాం. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సంజీవని తెస్తున్నాం. ఇప్పటికే కుప్పంలో బిల్‌గేట్స్ ఫౌండేషనుతో డీజీ నెర్వ్ సెంటర్ ఏర్పాటు చేశాం. త్వరలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తాం. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి తెస్తాం. పేద ప్రజల కోసం.. వారి ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది." అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో విదేశాల్లో ఉన్న వారితో జూమ్ ద్వారా చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు పలువురు సౌదీ ఆరేబియాకు చెందిన తెలుగువారు ముందుకు వచ్చాయి. వారితో నిర్వహించిన ముఖాముఖి సందర్భంగా పలువురు బంగారు కుటుంబాలకు చెందిన ప్రతినిధులు భావోద్వేగానికి గురయ్యారు. పీ4 ద్వారా హెచ్‌సీఎల్ కంపెనీలో ఉద్యోగం కల్పించటంతో కృష్ణా జిల్లావాసి పావని భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. అలాగే కుప్పంలో తాను దత్తత తీసుకున్నదానికి సంకేతంగా అడాప్ట్ ట్రీని బంగారు కుటుంబాలకు ముఖ్యమంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ కుటుంబరావు, ఎన్నార్టీ ఛైర్మన్ వేమూరి రవి కుమార్, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఓ వ్యక్తి తిరుమల శ్రీవారికి 121 కిలోల బంగారం ఇస్తున్నాడు

### ఓ అజ్ఞాత భక్తుడి గురించి వెల్లడించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వర స్వామికి ఓ అజ్ఞాత భక్తుడు అత్యంత భారీ విరాళాన్ని సమర్పించనున్నారు. ఏకంగా 121 కిలోల మేలిమి బంగారాన్ని స్వామివారికి కానుకగా ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఈ ఆసక్తికర విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా వెల్లడించారు. మంగళగిరిలో మంగళవారం జరిగిన 'పీ4' (ప్రజలు, ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం) కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ఆ అజ్ఞాత భక్తుడి గురించి కొన్ని వివరాలు పంచుకున్నారు. "నాకు బాగా తెలిసిన ఒక భక్తుడు ఉన్నారు. ఆయన ఒక కంపెనీ పెట్టాలనుకుని, ఎంతో కష్టపడి స్థాపించారు. వ్యాపారంలో విజయవంతం అయ్యారు. ఇటీవల తన కంపెనీలోని 60 శాతం వాటాను విక్రయించారు. దాని ద్వారా ఆయనకు సుమారు 1.5 బిలియన్ డాలర్లు, అంటే మన కరెన్సీలో దాదాపు 6 కోట్ల రూపాయలు వచ్చాయి" అని తెలిపారు.

"ఈ సంపద అంతా తనకు ఆ వెంకటేశ్వర స్వామి దయ వల్లే వచ్చిందని ఆయన ప్రగాఢంగా విశ్వసించారు. అందుకే స్వామివారికి తిరిగి కృతజ్ఞతగా ఏదైనా సమర్పించుకోవాలని భావించారు. ఈ క్రమంలోనే 121 కిలోల బంగారాన్ని విరాళంగా ఇస్తున్నారు. దీని విలువ సుమారు రూ. 150 కోట్లు ఉంటుంది. అయితే, తన పేరును ఎక్కడా బయటపెట్టవద్దని ఆయన ఒక లేఖ ద్వారా స్పష్టంగా కోరారు" అని చంద్రబాబు వివరించారు. ఈ విరాళం గురించి మరిన్ని ఆసక్తికర విషయాలను చంద్రబాబు పంచుకున్నారు. "సాధారణంగా తిరుమలలో స్వామివారికి రోజుకు సుమారు 120 కిలోల ఆభరణాలు అలంకరిస్తారు. యాదృచ్ఛికంగా ఈ భక్తుడు కూడా 121 కిలోల బంగారం ఇస్తున్నారు. బహుశా ఈ విషయం ఆయనకు తెలిసి ఉండకపోవచ్చు. ఒకే వ్యక్తి ఇంత పెద్ద మొత్తంలో విరాళం ఇస్తున్నారంటే, అది ఆయనకు దేవుడిపై ఉన్న అపారమైన నమ్మకానికి నిదర్శనం" అని చంద్రబాబు పేర్కొన్నారు.

# సోషల్ మీడియా దుష్ప్రచారాలపై కఠిన చర్యలు



మొదటి పేజీ తరువాయి

హెచ్చరించారు. అనంతరం బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. ఇలాంటి పోస్టులను అరికట్టేందుకు అవసరమైతే చట్టం తీసుకొచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైకాపానేతల్లో మార్పు రాలేదని అనిత అన్నారు. అమరావతి ముంపునకు గురైందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని.. సొంత మీడియాలో విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. అమరావతిపై వైకాపా అనుకూల మీడియా, సోషల్ మీడియాలో మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. ప్రజల్లో అభద్రతాభావం నింపుతున్నారు. రాజధానిగా అమరావతి కొనసాగాలని లక్షలాదిగా మహిళలు బయటకు వచ్చి పోరాడారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక్కో ఇటు-కా పేర్చుకుంటూ సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారు. అది చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడేవారిపై రాజద్రోహం కింద కేసులు పెట్టాలన్నారు. ప్రకాశం బ్యారేజ్‌లో ఒక్క గేటుకు చిన్న రిపేర్ వస్తే రాద్ధాంతం చేశారు. వైకాపా సొంత పత్రికలో రోజుకో నకిలీ వార్త రాస్తున్నారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన శ్రీకాంత్ ఇప్పటికే నెల్లూరు జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. పెరోల్ ఇచ్చిన వారంలోపు రద్దు చేసి జైలుకు పంపాం. పెరోల్ ఎవరు ఇచ్చారనేదానిపై దర్యాప్తు చేపట్టాం.. చర్యలు తీసుకుంటాం. దీని వెనుక ఏం జరిగిందో.. ఎవరున్నారో పరిశీలిస్తున్నాం. మాజీ సీఎం జగన్ కొందరిని పెంచి పోషించారు. గతంలో ఉన్నట్లే ఇప్పుడు కూడా కొనసాగుతుందని అనుకోవద్దు. అసాంఘిక శక్తులు, ముఠాలు, రౌడీలు జాగ్రత్తగా ఉండాలి. ఇది వైకాపా ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వమని తెలుసుకోవాలి. అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో సీఎం చంద్రబాబుకు బాగా తెలుసని హోం మంత్రి అన్నారు. 14 నెలల కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు చేపట్టామని.. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారామె. వీటిని చూసి ఓర్వలేకనే తప్పుడు ప్రచారాలతో ఎదురుదాడి చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ వైసీపీపై హోంమంత్రి అనిత తీవ్ర విమర్శలు చేశారు. అబద్ధాలు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. వైసీపీ హయాంలోనూ అవే అవాస్తవాలను ప్రచారం చేశారని దుయ్యబట్టారు. ఉదయం లేచింది మొదలుకొని అమరావతి మునిగిపోయింది అని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అమరావతిలో నిర్మాణాల వద్ద పునాదుల వద్ద కాస్త నీరు చేరవా అని ఆమె ప్రశ్నించారు. నెగిటివ్ యాంగిల్‌లో సోషల్ మీడియాలో ప్రొజెక్ట్ చేయడం దారుణమన్నారు. అమరావతి మహిళా రైతులు నాడు బయటకు వచ్చి పాదయాత్రలు చేసి అమరావతిని నిలబెట్టారని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ అమరావతిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారంటూ హోంమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి మునిగిపోతుంది.. పొన్నూరు వైపు నీటిని డైవర్ట్ చేశారని అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారని అనిత ఫైర్ అయ్యారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# వివేకా హత్య కేసును లోతుగా దర్యాప్తు చేయాలి



**న్యూఢిల్లీ :** వివేకా హత్య కేసులో మరింత లోతుగా దర్యాప్తు అవసరం ఉందని వివేకా కుమార్తె సునీత లాయర్ సిద్ధార్థ లూథ్రా పేర్కొన్నారు. అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో బయటకు రావాల్సి ఉందన్నారు. సాక్షులను బెదిరించడం, సాక్ష్యాలను నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని లూథ్రా కోర్టుకు వెల్లడించారు. సునీత దంపతులతోపాటు- రాంసింగ్‌పైనా కుట్రపూరితంగా కేసులు నమోదు చేశారని వివరించారు. వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ఎన్.కె. సింగ్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. వివేకా కుమార్తె సునీతతోపాటు, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, అప్పటి సీబీఐ విచారణాధికారి రాంసింగ్‌పై పెట్టిన కేసులను క్వాష్ చేస్తామని ధర్మాసనం పేర్కొంది. వివేకా కుమార్తె సునీత తరఫున న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. అవినాష్ సహా ప్రధాన నిందితుల బెయిల్ రద్దు చేయాలని కోరారు. సుప్రీంకోర్టు గడువు వల్లే దర్యాప్తు ముగించినట్లు- సీబీఐ చెబుతోందని లూథ్రా వివరించారు. దీంతో ఆ కేసులను సుప్రీంకోర్టు క్వాష్ చేసింది. సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. నిందితులను కాలపరిమితి లేకుండా జైలులో ఉంచడం మంచిది కాదు. కానీ.. హత్య తీరు చూస్తే నిందితులకు 2, 5 ఏళ్లు చాలా తక్కువే అనిపిస్తోంది. ఆధారాలు చెరిపేయడం, సాక్ష్యాధారాలు లేకుండా చేయడం నిరూపితమైంది. ముందు గుండెపోటు- అని.. తర్వాత రక్తపు వాంతులని ప్రచారం చేశారు. హత్య అని తెలియకుండా అన్ని విధాలా ప్రయత్నం చేశారు. అన్ని వివరాలు దర్యాప్తులో పూర్తిగా బయటపడ్డాయని ఎస్వీ రాజు కోర్టుకు వివరించారు. ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది హుజేఫా అహ్మదీ వాదనలు వినిపిస్తూ..నిందితుడు శివశంకర్ రెడ్డి కొడుకు చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ పేరుతో కడప జైలుకు వెళ్లారు. ఇందుకు సంబంధించి అన్ని ఆధారాలు ఫొటోలతో సహా ఉన్నాయి. జైలుకెళ్లి అప్రూవర్ దస్తగిరిని బెదిరించినట్లు- సాక్ష్యాలున్నాయని పేర్కొన్నారు. ఇక ఈ కేసులో కోర్టు మరణశిక్ష విధించే అవకాశం కూడా ఉందని సీబీఐ తరపు న్యాయవాది పేర్కొన్నారు.

# ఎన్నిక ఏదైనా పోటీకి సిద్ధంగా ఉండాలి

### పార్టీ కార్యకర్తలకు బిజెపి అధ్యక్షుడు మాధవ్ పిలుపు



**పార్వతీపురం :** సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీ.. పోటీ- ఏదైనా భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పోటీ- చేసేందుకు సిద్ధమవ్వాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో మంగళవారం ఆయన పర్యటించారు. ముందుగా ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో మాధవ్ మాట్లాడారు. జిల్లా అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉగ్రవాద కార్యకలాపాలను అణచివేస్తుందని మాధవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ...విజయనగరంతో పాటు- అన్నమయ్య, సత్యసాయి జిల్లాల్లో ఉగ్రవాద కార్యకలాపాలు వెలుగు చూడడం ఆందోళన కలిగిస్తోంది. నిఘా వ్యవస్థలు మరింత జాగృతితో వ్యవహరించాలి. బోగస్ ఓటర్ల విషయంలో రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు ఆధారాలుంటే చూపాలి. లేదంటే ఆయన జాతికి క్షమాపణ చెప్పాలి. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్తాం. కడప జిల్లాలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో జగన్‌కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు చౌకబారు విమర్శలు మానుకోవాలని మాధవ్ హితవు పలికారు.

# ఎన్టీఆర్ కుటుంబంలో విషాదం

### జయకృష్ణ భార్య పద్మజ మృతి... నివాళి అర్పించిన చంద్రబాబు తదితరులు



**హైదరాబాద్ :** నందమూరి వారి ఇంట విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తనయుడు నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ మరణించారు. మంగళవారం ఉదయం ఆమె మరణించారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు పద్మజ స్వయాన సోదరి అవుతారు. పద్మజ మరణ వార్త విని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు- ఆయన కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. నందమూరి ఫ్యామిలీకి చెందిన వారంతా ఒకొక్కరుగా జయకృష్ణ నివాసానికి చేరుకొంన్నారు. నందమూరి పద్మజ భౌతికకాయానికి ఏపీ సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. ఎన్టీఆర్ పెద్ద కుమారుడు నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ అనారోగ్యంతో బాధపడుతూ ఉదయం కన్నుమూశారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని జయకృష్ణ నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు.. పద్మజ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మా పెళ్లి విషయంలో జయకృష్ణ, పద్మజ పెద్ద దిక్కుగా ఉండి అన్నీ చూసుకున్నారు. ఇంట్లో అందరూ యంగ్‌స్టర్స్‌గా ఉంటే మా అత్తగారి తర్వాత ఆవిడే కుటుంబ పెద్దగా అందరితో కలుపుగోలుగా ఉండేవారు. అనారోగ్యంతో ఆమె మృతి చెందడం చాలా బాధేస్తోంది. అందరికంటే జయకృష్ణ గారికి తీరని లోటు-. ఎన్టీఆర్ కుటుంబంలో మొదట నాకు పరిచయం జయకృష్ణగారితోనే. నేను సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్నప్పుడు.. ఎగ్జిబిటర్‌గా ఆయన నా దగ్గరికి వచ్చే వారు. ఆ తర్వాత ఎన్టీఆర్ గారిని కలవడం.. అవన్నీ జరిగాయి. అన్ని విషయాలు ముందుండి ఆలోచించింది జయకృష్ణే. ఆయన కుటుంబానికి అందరం అండగా ఉంటాం అని చంద్రబాబు తెలిపారు. మంత్రి నారాలోకేశ్, భువనేశ్వరి, బాలకృష్ణ ఇక కటుఉంబ సభ్యులంతా నివాళి అర్పించారు.

# వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు

**విశాఖపట్నం :** వాతావరణ పరిస్థితిపై విశాక తుపాను హెచ్చరిక కేంద్రం అధికారి కుమార్ కీలక సమాచారం ఇచ్చారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారిందని చెప్పారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. మత్స్యకారులు సముద్రంలో వేటకి వెళ్లొద్దని హితవు చెప్పారు.వాయుగుండం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని జగన్నాథ్ కుమార్ తెలిపారు పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. అన్ని పోర్టులలోనూ మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోందన్నారాయన. కోస్తా తీరం వెంబడి 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని.. మత్స్యకారులు వేటకు వెళ్లవొద్దని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. ఒరిస్సాలోని భవానీ పట్నానికి 90 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉందన్నారు. ఈ వాయుగుండం దక్షిణ ఒరిస్సా, దక్షిణం చత్తీస్‌ఘడ్ మీదుగా ప్రయాణించి అల్ప పీడనముగా బలహీనపడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో ఆంధప్రదేశ్ రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని జగన్నాథ్ తెలిపారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా లోతట్టు- ప్రాంతాల ప్రజలు సురక్షితమైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. పిడుగులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో.. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదన్నారు. వ్యవసాయ పనులకు వెళ్లిన వారు చెట్ల కింద తలదాచుకోవద్దని సూచించారు. సురక్షితమైన ప్రాంతాల్లో ఉండాలన్నారు.



# కొండా సురేఖ జన్మదినాన్ని పురస్కరించుకొని పండ్ల పంపిణీ



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..** వరంగల్, సికేఎం కాలేజ్‌బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి ప్రియతమ నాయకురాలు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాలయ శాఖ మంత్రివర్యులు గౌ శ్రీ కొండా సురేఖ -మురళీధర్ రావు గార్ల జన్మదినాన్ని పురస్కరించుకొని సికేఎన్ కాలేజ్ కొండా యువసేన ప్రెసిడెంట్ మరియు వరంగల్ ఈస్ట్ యూత్ కాంగ్రెస్ నాయకుడు బత్తుల వినోద్ గారి ఆధ్వర్యంలో సి.కేం కళాశాల వద్ద కేక్ కటింగ్ మరియు పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగిందిఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నాయకులు పిసిసి డెలికేట్ మెంబర్ నల్గొండ రమేష్ గారు మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు తోట హరీష్ పాల్గొని కేక్ కటింగ్ మరియు పండ్ల పంపిణీ చేసి అనంతరం నల్గొండ రమేష్ మాట్లాడుతూ మా అభిమాన నాయకురాలు కొండ సురేఖ -మురళీధర్ రావు గారు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండి పేదలకు ఎప్పుడు సేవ చేసేలా భగవంతుని శక్తి నివ్వాలని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లి కాంగ్రెస్ రాష్ట్ర మహిళా కార్యదర్శి గిరి గిరి పుష్ప, వరంగల్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమలక్ష్మి,21,38,41డివిజన్ ప్రెసిడెంట్స్ కొమ్ముల సందీప్, మంద సన్నీ, నలుగుంటి బొబ్బిలి, వరంగల్ ఈస్ట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ హుస్సేన్, 20 వ డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేట్ గుర్రాల సాయి నాయకులు ఇనుగాల బాబు, నీలం మధు, నాగోతు మురళి, కుసుమ మురళి, మురుపట్ల సాయి , కొమ్ముల ప్రదీప్, పాషా, సర్వర్, సునీల్, ఎండి నవాజ్, శరత్, శ్రీధర్, చంటి మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కొండ అభిమానులులి పాల్గొన్నారు

# వినాయక విగ్రహం తరలింపులో విషాదం

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి, మరొకరు గాయాలు

**కామారెడ్డి,ఆగస్టు19(సమయం న్యూస్ ) :** కామారెడ్డి జిల్లాలో వినాయక చవితి ఉత్సవాల సన్నాహాల్లో విషాదం చోటుచేసుకుంది. విగ్రహం తరలింపులో విద్యుత్ షాక్ తగిలి సిరిసిల్లకు చెందిన ఓ యువకుడు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన పాల్వంచ మండలం ఆరేపల్లి గ్రామ శివారులో మంగళవారం ఉదయం జరిగింది.

విగ్రహం కొనడానికి 15 మంది బయల్దేరిన యువకులు...వివరాల ప్రకారం సిరిసిల్ల జిల్లా గోపాల్‌నగర్, సుభాష్‌నగర్ ప్రాంతాలకు చెందిన సుమారు పదిహేనుగురు యువకులు వినాయక విగ్రహం కొనుగోలు చేసేందుకు ఆర్మూర్ పట్టణ పరిధిలోని పెర్కిట్ గ్రామానికి వెళ్లారు. అక్కడ ఒక భారీ విగ్రహాన్ని కొనుగోలు చేసి ట్రాక్టర్‌లో తీసుకువస్తుండగా ప్రమాదం జరిగింది.

కరెంట్ వైర్లను తాకిన విగ్రహం...పాల్వంచ మండలం ఆరేపల్లి శివారులోని కస్తూర్బా పాఠశాల సమీపానికి చేరుకున్న సమయంలో విగ్రహం పైభాగం ఎలక్ట్రిక్ వైర్లను తాకింది. దీంతో ట్రాక్టర్‌పై ఉన్న ఇద్దరు యువకులు విద్యుత్ షాక్‌కు గురై కిందపడ్డారు.

ఒకరు మృతి - మరొకరికి గాయాలు...స్థానికులు వెంటనే ఇద్దరినీ కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గోపాల్‌నగర్‌కు చెందిన 19 ఏళ్ల లక్ష్మీనారాయణ అప్పటికే మృతి చెందగా, సుభాష్‌నగర్‌కు చెందిన సాయి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇలాంటి ఘటనలు వరుసగా...కొన్ని రోజుల క్రితం హైదరాబాద్‌లోనూ వినాయక విగ్రహాలను తరలించే సమయంలో విద్యుత్ షాక్ తగిలి బండ్లగూడలో ఇద్దరు, అంబర్‌పేట్‌లో ఒకరు మృతి చెందిన విషయం తెలిసిందే. వరుసగా జరుగుతున్న ఇలాంటి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి.

అధికారులు సూచనలు...వర్షాకాలం కావడంతో విద్యుత్ ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయని అధికారులు హెచ్చరిస్తున్నారు. విగ్రహాలను తరలించే ముందు మార్గాన్ని పరిశీలించి, ఎక్కడైనా విద్యుత్ లైన్లు అడ్డుగా ఉంటే సంబంధిత శాఖలకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.

**బండ్లగూడ, మైలార్ దేవ్ పల్లి ఘటనపై శ్రీ శ్రీరామ్ మోహన్, సూపరింటెండింగ్ ఇంజనీర్, రాజేంద్రనగర్ సర్కిల్, విద్యుత్ (TGSPDCL) శాఖ స్పందన**

మైలార్ దేవ్ పల్లి బండ్లగూడలో దాదాపు 23 అడుగులఎత్తున ఉన్న గణేష్ విగ్రహం తరలింపు.విద్యుత్ శాఖ మూలంగా ఇద్దరు వ్యక్తులు చనిపోయినట్లు వివిధ ప్రసార మాధ్యమాల్లో ప్రచారం..విద్యుత్ శాఖ మూలంగా చనిపోయినట్లు ఆనవాళ్లు లేవు. ట్రాలీ మీద వున్న వ్యక్తులు కింద పడటం వలన తీవ్ర గాయాలయ్యాయి. మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నాం.పైన ఉన్న 33 కెవి విద్యుత్ లైన్ తెగడం గాని వేలాడడం గాని జరగలేదు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం లేదు.సంఘటన ప్రదేశాన్ని పరిశీలించిన విద్యుత్ శాఖ SE, రాజేంద్రనగర్ శ్రీ రామ్ మోహన్.

# పంట ఉత్పత్తులపై కనీస మద్దతు ధర పెంపు

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, ఆగస్టు 19 : ( సమయం న్యూస్ )** భారత ప్రభుత్వం ఖరీఫ్ 2025-26 సీజన్ కు పంట ఉత్పత్తులపై కనీస మద్దతు ధర పెంచడం జరిగిందని, నిర్దేశించిన మద్దతు ధరకు రైతులు తమ పంటను విక్రయించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.క్వింటాకు వరి కామన్ గ్రేడ్ రూ. 2369, గ్రేడ్ ఏ రూ. 2389, జొన్నలు హైబ్రిడ్ రూ. 3699, మాల్దండి రూ. 3749, సజ్జలు రూ. 2775, రాగులు రూ. 4886, మొక్కజొన్న రూ. 2400, కందులు రూ. 8000, పెసర్లు రూ. 8768, మినుములు రూ. 7800, పల్లికాయ రూ. 7263, పొద్దు తిరుగుడు గింజలు రూ. 7721, సోయాబీన్ ఎల్లో రూ. 5328, నువ్వులు రూ. 9846, నైజర్ సీడ్ రూ. 9537, పత్తి పొడగాటి మధ్య రకం (29.5-30.5) రూ. 8110, మధ్య రకం (24.5- 25.5) రూ. 7710 రూపాయలు మద్దతు ధరగా నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు. మద్దతు ధర అంశాన్ని రైతులు గమనించి తమ పంట ఉత్పత్తులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని కనీస మద్దతు ధర పొందాలని, అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పెసరపంటల రైతులునిఆదుకోండి : దొండపాటి



**ఖమ్మం , ఆగస్టు 19 :** జిల్లాలోని కొణిజర్ల లో తుఫానుకు నష్టపోయిన పెసర పంట రైతులను ప్రభుత్వం ఎకరానికి 25 వేల రూపాయలు పరిహారం అందించి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు మంగళవారం రైతు సంఘం బృందం కొణిజర్లలో తుఫాను నష్టపోయిన పెసర పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకరానికి 50 వేలు పెట్టుబడి పెట్టి , తుఫానుకు నష్టపోయిన పెసర పంట రైతులకు పంటల భీమా పథకం లేకపోవడంతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . పంటల బీమా పథకాన్ని ఏర్పాటుచేసి రైతులను అన్ని విధాలుగా ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సంవత్సరం అధిక వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు పంటలు పండించిన చేతికి వచ్చే పరిస్థితి లు కనపడట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని , తుఫానుకు నష్టపోయిన అన్ని పంటలను ప్రభుత్వం సర్వే చేసి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలనిఅన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు స్వర్ణ రమేష్ ,తండు సోమయ్య, తొటపల్లి సీతారాములు, కొమ్మినేని వెంకయ్య. తుప్పతివెంకటేశ్వర్లు, పొట్ట బత్తిని వెంకటాద్రి ,ఎస్ కే వజీర్, బండార్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూసెన్స్ చేస్తే సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు

## 2 నెలల్లో 114 అరెస్టు 11 లక్షల ద విలువ చేసే గంజాయి స్వాధీనం

## టౌన్ ఏసీపీ రమణమూర్తి



**ఖమ్మం , ఆగస్టు 19 : ( సమయం న్యూస్ )** బహిరంగ మద్యపానం, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లో సమయానికిమించిషాపులుతెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, పుట్టినరోజు వేడుకలు రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి ,పబ్లిక్ న్యూసెన్స్ చేస్తే సిటీ పోలీసు యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని టౌన్ ఏసీపీ రమణమూర్తి మంగళ వారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.చోరీ కేసులను చేదించేందుకు మూడు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేసినట్లు తెలిపారు. చోరీ సంఘటనా స్థలంలో లభించిన ఆధారాల మేరకు త్వరితగతిన కేసు ఛేదించేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు తెలిపారు.త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పేర్కొన్నారు.నగరంలోని పలు ప్రాంతాలలో రికార్డు అయిన సిసి కెమెరాల పుటేజ్ ఆధారంగా అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు నగరంతో పాటు శివారులో ప్రాంతాలలో డివిజన్ పోలీసుతో పాటు టాస్క్ ఫోర్స్, సిసిఎస్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయని, ఈ ప్రయత్నాలలో భాగంగా ఈ ఏడాది జులై, ఆగస్టు నెలలోనే ఖమ్మం డివిజన్ లో 38 కేసులు నమోదు చేసి 167 మంది గంజాయి బ్యాచ్ లను గుర్తించి, 114 మందిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. వారి నుండి 11 లక్షల విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

# స్వేరో పర్వతగిరి మండల కమిటీ ఎన్నిక



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** పర్వతగిరి: స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీని నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్ జిల్లా అధికార ప్రతినిధి గారే జయరాజ్ లు ప్రకటించారు. ఈరోజు జరిగిన మండల కమిటీ సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు.

అధ్యక్షుడు గా ఎద్దు రాహుల్,,ప్రధాన కార్యదర్శి గా దరావత్ జీవన్ ,,అధికార ప్రతినిధి గా జిల్లా అనీల్,,ప్రధాన సలహాదారుడు గా వర్కాల రాజు,ఉపాధ్యక్షులుగా సంతోష్, గౌతమ్ ,,సహాయ కార్యదర్శులుగా నవీన్, జైపాల్ ,ప్రచార కార్యదర్శులుగా వినోద్, విజయ్,ట్రెజరర్లు గా కందికట్ల ఆకాష్, సతీష్,మండల నాయకులుగా

1.జీ. గణేష్
2. నరేష్
3.బి. రమేష్
4.. అల్తాఫ్
5. ఎం. అభిషేక్
6. ఈ. అజయ్
7. ఎన్. విక్రమ్

లను ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ జయరాజ్ లు మాట్లాడుతూ జ్ఞాన సమాజ నిర్మాణం కోసం అత్యున్నత విలువలు కలిగి విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గొప్ప నెట్వర్క్ స్వేరోస్ అని అన్నారు. నూతనంగా ఎన్నుకోబడ్డ నాయకులు సామాజిక, విద్యా చైతన్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ నాయకులు జంగిలి యాకయ్య, జిల్లా నాయకులు బానోతు రమేష్, దినేష్, కాసర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు కష్టాలు తప్పడం లేదు

## కెసిఆర్ హయాంలో ఒక రైతు కూడా రోడ్డు ఎక్కలేదు

## తక్షణమే రైతులందరికీ ఇబ్బందులు లేకుండా యూరియా అందించాలి

## బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి. రాజేశ్వర్ రావు.



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్.. పర్వతగిరి , ఆగష్టు 19 :** వరం గల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని విధాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా రైతులను మాత్రం తీవ్రంగా కష్ట పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గం లో ఈరోజు పర్వతగిరి మండలాల లో యూరియా కోసం రైతులు ఎదుర్కొంటున్న కష్టాలపై ఆయన మాట్లాడారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క రైతు కూడా ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూసుకున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ రైతులు యూరియా కోసం పడిగాపులు గాయాల్సిన పని లేకుండా నాట్ల సమయంలోనే బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుకు యూరియా అందుబాటులో ఉంచేదని గుర్తు చేశారు. పదేళ్లలో ఏ ఒక్కరోజు యూరియా కోరత లేని విధంగా ఉంటే ఇప్పుడెందుకు ఇలా యూరియా కోసం రైతులు ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్లే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. ఆయన అన్నారు. రైతులను అన్ని విధాల ఆదుకుంటున్నామని గొప్పలు చెప్పుకుంటున్నరని అన్నారు.

# ఉపరాష్ట్రపతిగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తా ? ప్రజాస్వామ్య ఔనత్యానికి మచ్చ

## సీనియర్ అడ్వకేట్ మహమ్మద్ జహీర్ అలీ

## ( సమయం ఇంటర్వ్యూ లో ...)



**ఖమ్మం , ఆగస్టు 19 : ( సమయం న్యూస్ ):** దేశం లోనే రెండవ అతిపెద్ద , రాజ్యాంగబద్ధ ఉపరాష్ట్రపతి పదవికి గాను ఆర్ఎస్ఎస్ కార్యకర్త సిపి రాధాకృష్ణన్ ను కేంద్రంలోని బిజెపి ఎన్ డి ఏ ప్రభుత్వం ఎంపిక చేయటం మన ప్రజాస్వామ్యం ఔన్నత్యానికి మాయని మచ్చ అని సీనియర్ అడ్వకేట్ మహమ్మద్ జహీర్ అలీ ఆరోపించారు. ఖమ్మం ఉమ్మడి జిల్లా సమయం ప్రతినిధి యం డి. షఫీ యు జమ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఉపరాష్ట్రపతి ఎన్నికపై మాట్లాడారు. ఇప్పటికే దేశంలో బిజెపి , ఆర్ఎస్ఎస్ వల్ల మతోన్మాదం , హిందూ ముస్లిం పేరుతో విద్వేషాలు ప్రబలుతున్న నేపథ్యంలో ఈ ఎంపిక సమంజసం కాదన్నారు. ముస్లింల వేషధారణలో , బురాలు ధరించి కూడా ముస్లిమేతరులు చేస్తున్న దురాగతాల తో ముస్లింలను దోషులుగా చూపెట్టే ప్రయత్నాలు సాగిస్తున్న తీరుతేన్నులు అందరు గమనిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధ ఉన్నతమైన పదవులలో ఆర్ఎస్-ఎస్ మూలాలు గల వ్యక్తులను కూర్చోబెడితే జరిగే పర్యాసనం ఏమిటనేది? ఎవరైనా ఇట్టే గ్రహిస్తారని తెలిపారు. ప్రజాస్వామ్యం ఔనత్యాన్ని కాపాడవలసిన బాధ్యత కలిగిన కేంద్ర ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడటం విచారకరమన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన మనదేశంలో సెక్యులరిజం కారణంగానే ప్రజాస్వామ్య విలువలు వర్ధిల్లుతున్నాయన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు సెక్యులర్ వాదిని ఉపరాష్ట్రపతిగా ప్రకటిస్తే బాగుంటుందని హితవు పలికారు. ప్రజాస్వామ్య వాదులు బిజెపి బి ఎన్ డి ఏ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తు న్నారని పేర్కొన్నారు.

# మహిళలపై జరుగుతున్న నేరాలు

## నిర్భయ చట్టం, POCSO చట్టం పై అవగాహన కార్యక్రమం






**పరిగి ఆగస్టు 19 ( సమయం న్యూస్):** వికారాబాద్ జిల్లా ఎస్ పి కె.నారాయణ మరియు పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని డేఫడీల్స్ జడ్ పి హెచ్ ఎస్ స్కూల్‌లో, పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు మరియు పరిగి ఎస్సై మోహన్ కృష్ణ సమక్షంలో మహిళలపై జరుగుతున్న నేరాలు నిర్భయ చట్టం, POCSO చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. మహిళలపై జరుగుతున్న నేరాలు నిర్భయ చట్టం, POCSO చట్టం గురించి 100 డయల్, "షీ" టీమ్ నం - 181, సీసీ కెమెరాలు,బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ,కమ్యూనిటీ పోలీసింగ్మానవ అక్రమ రవాణా,మద్యపాన నిషేధం, బ్యాంకింగ్, ఆన్‌లైన్ మోసాలు,గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధంసైబర్ నేరాలపై అవగాహన (నం: 1930)వివిధ అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామానంద్,అధ్యాపక బృందం, వికారాబాద్ కళాబృందం ఇంచార్జ్ అశోక్, విద్యార్థులు, విద్యార్థినులు, మరియు "షీ" టీమ్ సభ్యులు సావిత్రి పాల్గొన్నారు.

# సాండ్ బజార్ ఏర్పాటుతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకెంతో ప్రయోజనం

- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరలో సాండ్ బజార్ లో ఇసుక లభ్యం
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమ కొండ ఆగస్టు19( సమయం న్యూస్) :** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో సాండ్ బజార్ ను ఏర్పాటు చేసిందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, టిజిఎండిసి అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసిఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సాండ్ బజార్ లో నాణ్యమైన ఇసుక ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సాండ్ బజార్ లో అందుబాటులో ఉన్న నాణ్యమైన ఇసుకను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీజీఎండిసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాండ్ బజార్ లో వినియోగదారులకు సరిపడే విధంగా ఇసుక నిల్వలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఇసుక కోసం వచ్చే లబ్ధిదారులకు సిబ్బంది ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉండాలన్నారు. సాండ్ బజార్ లో లభించే ఇసుకను తీసుకోవడానికి ఆన్లైన్లో బుక్ చేసుకోవాల్సి ఉంటుందని, ఆన్లైన్లో బుక్ చేసుకోవడం రాని వారికి సిబ్బందినే ఆన్లైన్లో ఇసుక బుకింగ్ చేసి అందించాలన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నందున ఆయా గ్రామాలలో ఇసుక అవసరాలను గుర్తించి ఆయా గ్రామాల వద్దకే ఇసుకను తీసుకెళ్లడానికి ఉన్న మార్గాలను చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఎంతో సహకారం అందిస్తుందని అన్నారు. స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో 80% ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ అయిందని, ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఇది అత్యధికమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు తక్కువ ధరలో లబ్ధిదారులకు ఇసుక అందించడమే లక్ష్యంగా సాండ్ బజార్ను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ రేట్ లో సాండ్ బజార్ లో ఇసుక లభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నాణ్యమైన ఇసుకను అందించే సాండ్ బజార్ ఏర్పాటుతో పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఉనికిచర్ల వద్ద రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాండ్ బజార్లో నాణ్యమైన ఇసుక తక్కువ ధరలో అందుబాటులో ఉంటుందని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీజీఎండిసి అధికారులు మాట్లాడుతూ టీజీఎండిసి పోర్టల్ ద్వారా, లేదా మీసేవ కేంద్రాల ద్వారా, ఆన్లైన్లో ఇసుకను బుకింగ్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఎండిసి నోడల్ అధికారి శ్రీనివాస్, పిడి హౌసింగ్ సిద్దార్థ నాయక్, హనుమకొండ, కరీంనగర్, పెద్దపల్లి ప్రాజెక్ట్ అధికారులు విష్ణువర్ధన్, వినయ్, రాజు, స్థానిక తహసిల్దార్ సదానందం, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# డీఈవో మామిడి జ్ఞానేశ్వర్ ను తక్షణమే సస్పెండ్ చేయాలి

- అక్రమాలకు పాల్పడుతున్న డిఈఓ జ్ఞానేశ్వర్
- ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కమిటీ
- ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్




**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** అక్రమాలకు పాల్పడుతున్న డిఈఓ జ్ఞానేశ్వర్ తక్షణమే సస్పెండ్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది మంగళవారం రోజున ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కమిటీ సమావేశం ఎస్ఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి సిద్దు అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ పర్వతగిరి మండలంలోని అన్నారం గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా సీబీఎస్ఈ పర్మిషన్ లేకుండా ఇష్టానుసారంగా విద్యార్థుల దగ్గర ఫీజులు వసూలు చేస్తూ పై అధికారులను తప్పుదోవ పట్టిస్తూ పల్లవి హై స్కూల్ పేరుతో అడ్మిషన్లు తీసుకుంటున్న పల్లవి హై స్కూల్ పైన కనీసం చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరుతున్నట్లుగా డీఈవో మామిడి జ్ఞానేశ్వర్ వ్యవహరిస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది. అదేవిధంగా ఎటువంటి డిఇఓకి కావలసిన అర్హతలు లేకుండా ఉన్నవారిని డీఈవోగా అనుమతి ఇవ్వడం ఎంతవరకు సబబు అని మండిపడ్డారు అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగుల పైన ఇష్టానుసారం వ్యవహరిస్తూ అసభ్య పదజాలంతో కనీసం ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వకుండా ఉపాధ్యాయుల పైన అసభ్య పదజాలాన్ని ఉపయోగిస్తూ ఉన్నా కూడా డీఈఓ పైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవ డం సిగ్గుచేటు అని అన్నారు గతంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీఈవో జ్ఞానేశ్వర్పైన కలెక్టర్ గారికి పలుమార్లు వినతి పత్రాలు అందజేసిన ఇప్పటివరకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు డీఈఓ జ్ఞానేశ్వర్ పై అధికారుల మరియు పొలిటికల్ లీడర్ల అండదండలతో ఇష్టాను రీతిలో వ్యవహరిస్తున్నారు కాబట్టి ఇప్పటికైనా తక్షణమే డిఈఓ పైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని అన్నారు లేనియెడల పెద్ద ఎత్తున భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలో చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కిషోర్ ఎల్ల స్వామి లక్ష్మణ్ రాకేష్ నగేష్ కుమార్ మహేష్ కుమార్ హర్ష రామ్ తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న గోదావరి ఉధృతి

### అధికార యంత్రాంగం అంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలి



**ఏలూరు జిల్లా :** ప్రజలు ఎవ్వరు నదిలోకి వెళ్లవద్దు..ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం వంటివి చేయరాదు- జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి గోదావరి వరద నేపథ్యంలో ఏలూరు కలెక్టరేట్ లో 1800-233-1077 మరియు 94910 41419 ఫోన్ నెంబర్ల తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు-జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం భవన సముదాయం నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన



**శేరిలింగంపల్లి ఆగస్టు 19 సమయం న్యూస్. :** నేడు20వ తేదీన బుధవారం రోజున ఉదయం 9 ఉదయం గంటలకు గచ్చిబౌలి లోని జి పి ఆర్ ఏ క్వార్టర్స్ రోడ్డు లో గల తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ బిల్డింగ్ ప్రాంగణంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నూతనంగా నిర్మించబోయే జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం భవన సము దాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఒక ప్రకటనలో తెలిపారు,శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలందరికీ ,ప్రజా ప్రతినిధులకు, కార్పొరేటర్లకు అధికారులకు,నాయకులకు ,కార్యకర్తలకు, మహిళ సోదరీమణులకు,వార్డ్ మెంబర్లకు, ఏరియా కమిటీ ప్రతినిధులకు, పాత్రికేయ మిత్రులకు,శ్రేయభిలాషులకు,అభిమానులకు, కాలనీల అసోసియేషన్ సభ్యులకు, కాలనీ వాసులకు తెలియచేయునది ఏమనగా రేపు అనగా 20వ తేదీన బుధవారం ఉదయం 9 గంటలకు గచ్చిబౌలి లోని జి పి ఆర్ ఏ క్వార్టర్స్ రోడ్డులోగల తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ బిల్డింగ్ ప్రాంగణంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నూతనంగా నిర్మించబోయే జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు

# ఓయూ డాక్టరేట్ పొందిన స్పోర్ట్స్ అథారిటీ ఎండి

### సోనీ బాలాదేవికి పలువురి అభినందనలు



**హైదరాబాద్ ఆగస్టు19( సమయం న్యూస్). :** తెలంగాణ ప్రాధికార సంస్థ వైస్ ఛైర్మెన్ మేనేజింగ్% డైరెక్టర్ శ్రీమతి ఏ సోనీ బాలాదేవి ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ బాటనీ విభాగంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సేకరించిన జిమ్నిమా సిల్వెస్ట్రే (Gymnema sylvestre (Retz) R. Br. ex Sm) లోని ఫైటోకెమికల్ సమ్మేళనాల పెరుగుదలలో ట్రైకోడెర్మా (Trichoderma spp) ప్రభావిత్వంపై అధ్యయనాలు అన్న అంశంపై ఆమె పరిశోధనా పత్రానికి యూనివర్సిటీ డాక్టర్ రేట్ తో సత్కరించింది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సర్ జిష్ణు దేవా శర్మ మరియు ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం కుమార్ ల చేతుల మీదుగా ఈ డాక్టరేట్ పట్టా ప్రధానం జరిగింది

అభినందించిన క్రీడామంత్రి... , క్రీడలు మరియు యువజన సేవల శాఖ మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి,తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ శ్రీ శివసేన రెడ్డి , డాక్టర్ సోనిబాలా దేవికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఉద్యోగులు సిబ్బంది కోర్సులు అధికారులు డాక్టర్ సోనిబాలా దేవి గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం..



**శేరిలింగంపల్లి ఆగస్టు 19 సమయం న్యూస్. :** అల్విన్ క్రాస్ రోడ్స్ అతిథి బ్యాంకెట్ హాల్ లో శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ నెల 24 ఆదివారం రోజున గౌరవ కేటీఆర్అధ్యక్షతన జరగనున్న ఆత్మీయ సమావేశనికి సన్నాహకంగా ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఆదివారం జరగబోయే సమావేశం కోసం విస్తృతంగా చర్చించడం. సూచనలు. సలహాలు తెలుసుకోవడం జరిగింది. నియోజకవర్గం భవిష్యత్తు కార్యాచరణ పార్టీ అభివృద్ధికి సంబంధించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ. వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరం రంగారావు, పురుషోత్తం యాదవ్ ,వాళ్ళ హరీష్, మిద్దెల మల్లారెడ్డి, రవీందర్ యాదవ్,సతీష్ రావు,రవి యాదవ్, జమీర్, రోజా, కిరణ్ యాదవ్, బాబు మియా, భద్రయ్య, రాగం జంగయ్య యాదవ్, అంజమ్మ, దార్గుపల్లి నరేష్, శామ్లెట్. శ్రీనివాస్ శేరిలింగంపల్లి అన్ని డివిజన్ల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## వరదల కారణంగా కోతకు గురైన నీటి కాలువ మరమ్మత్తులు పూర్తి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ ఆగస్టు19( సమయం న్యూస్). :** భారీ వర్షాలు వరదల కారణంగాకోతకు గురి అయిన నీటి కాలువ యుద్ధ ప్రాతి పతికిన తాత్కాలి మరమ్మత్తులు. చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం శివంపేట మండలంశివంపేట్ మండలం నుండి ఉసిరిక పల్లి వెళ్లే దారిలో వర్షాల వల్ల రోడ్డు డ్యామేజ్ అయిన దానిని ఆర్ అండ్ బి అధికారులతో పరిశీలించిన అనంతరం గుండ్లపల్లి పొలాల్లోకి నీటి కాల్వ తెగిపోయిన దాన్ని నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ, అధికారులను క్షేత్రస్థాయిలో ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. అప్రమత్తతే సంపూర్ణ రక్ష అనే నినాదంతో ప్రజలందరూ అధికారులకు సహకరించాలన్నారు. పొంగుతున్న వాగులు చెరువుల వద్దకు వెళ్లి ప్రమాదాల గురి కావద్దని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటికి తిరగవద్దని సూచించారు. గండ్లపల్లి పొలాల్లో నీటి కాలువ గండిని పరిశీలిస్తూ తాత్కాలిక మరమ్మతులపై దృష్టి పెట్టామని యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేసి రైతుల పొలాలకు వరద నీటి వలన ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు చేపట్టామన్నారు. దెబ్బతిన్న నష్టాన్ని అంచనా వేయాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉద్యోగిగా ఇమ్రాన్ అహ్మద్ కు పురస్కారం



**భద్రాద్రి, కొత్తగూడెం , ఆగస్టు 19 : ( సమయం న్యూస్ )** ఇటీవల 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కొత్తగూడెం ఐ డి ఓ సి లో జరిగిన సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా జిల్లా మైనార్టీ సంక్షేమ కార్యాలయ ఉర్దూ ఆఫీసర్ యం డి. ఇమ్రాన్ అహ్మద్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పురస్కారం అందుకున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. టీ బి మేసా రాష్ట్ర కోశాధికారిగా వ్యవహరిస్తున్న ఇమ్రాన్ అహ్మద్ కు ఈ సందర్భంగా పలువురు అభినందనలు ప్రకటించారు.

## ఎలక్ట్రిక్ బైక్, బైక్ డీ

**- ఒకరికి తీవ్ర గాయాలు.**

రాయపోల్ ఎలక్ట్రిక్ తండర్ బైక్ ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాయపోల్ మండలం అనాజ్పూర్ గ్రామానికి చెందిన మత్తమల్ల రామచంద్రం అతని కుమారుడు ఎలక్ట్రిక్ తండర్ బైక్ పై తొగుట మండలం వెంకట్రావుపేటలోని పౌల్ట్రీ ఫార్మ్ కు వెళ్లి పనులు ముగించుకొని తిరిగి వస్తుండగా మార్గమధ్యలో అనాజిపుర్ సబ్ స్టేషన్ వద్దకు రాగానే అతి వేగంగా అజాగ్రత్తగా ఎదురుగా వస్తున్న బైకు ఢీకొట్టడంతో రామచంద్రంకు తీవ్ర గాయాలు అయ్యాయి. అతడి కుమారుడికి స్వల్పంగా గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు వెంటనే అతడిని 108 వాహనం ద్వారా గజ్వేల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందిన అనంతరం మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. రామచంద్రం భార్య ఎల్లవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ దేవయ్య తెలిపారు.

# భారత జూనియర్ ఇంటర్నేషనల్ సిరీస్ కోటక్ పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో ప్రారంభం




**క్రీడాప్రతినిధి , ఆగస్టు 19 :** బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (BWF) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రతిష్టాత్మక ఇండియా జూనియర్ ఇంటర్నేషనల్ సిరీస్ 2025 రేపటి నుండి (ఆగస్టు 20 నుంచి 24 వరకు) హైదరాబాద్‌లోని కోటక్ పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో జరుగనుంది. ఈ టోర్నమెంట్‌లో ప్రపంచవ్యాప్తంగా 350 మందికి పైగా యువ బ్యాడ్మింటన్ క్రీడాకారులు పోటీ పడనున్నారు. ఆగస్టు 20 ఉదయం 11 గంటలకు తెలంగాణ రాష్ట్ర క్రీడా మరియు యువజన సేవల మంత్రి శ్రీ వాకాటి శ్రీహరి గారి సమక్షంలో టోర్నమెంట్ ప్రారంభం కానుంది. ఫైనల్స్ ఆగస్టు 24న ఉదయం 9 గంటలకు ప్రారంభమై, మధ్యాహ్నం 1 గంటకు బహుమతి ప్రదాన కార్యక్రమం జరుగుతుంది. ఈ సిరీస్‌లో ఇంగ్లాండ్, ఇరాన్, ఐర్లాండ్, భారత్, మలేషియా, థాయ్‌లాండ్, అమెరికా, యుఎఇ నుండి వచ్చిన క్రీడాకారులు సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో తలపడతారు. ఇది BWF ర్యాంకింగ్ టోర్నమెంట్ కావడంతో, ఇక్కడి ప్రదర్శనల ఆధారంగా క్రీడాకారుల అంతర్జాతీయ ర్యాంకింగ్స్‌లో మార్పులు చోటు చేసుకుంటాయి. దీని ద్వారా వారికి వరల్డ్ జూనియర్ ఛాంపియన్‌షిప్స్ మరియు ఖండ స్థాయి టోర్నమెంట్లకు అర్హత సాధించే అవకాశం ఉంటుంది. ఈ సందర్భం గా కోటక్ మహీంద్రా బ్యాంక్ హెడ్ CSR & ESG, హిమాంషు నిచ్‌సర్కర్ మాట్లాడుతూ,"పుల్లెల గోపీచంద్ అకాడమీ దేశంలోని యువ క్రీడాకారులకు ప్రేరణనిచ్చే అత్యుత్తమ శిక్షణా వేదిక. ఈ టోర్నమెంట్ కేవలం పోటీ మాత్రమే కాదు, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే అనుభవాన్ని మన యువ క్రీడాకారులకు ఇక్కడే అందిస్తోంది. ఇది వారి ఆట నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి, వ్యూహాలను మెరుగుపరచుకోవడానికి, ప్రపంచ స్థాయి పోటీని అర్థం చేసుకోవడానికి దోహదపడుతుంది" అని తెలిపారు. ఈ పోటీల ద్వారా ఎనిమిది దేశాల యువ క్రీడాకారులు ఒకే వేదికపై పోటీపడుతూ స్నేహభావం, సాంస్కృతిక మార్పిడి, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించనున్నారు. కోటక్ మహీంద్రా




బ్యాంక్ తమ CSR ప్రణాళికలో భాగంగా క్రీడల ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమానికి మద్దతు ఇస్తోంది. క్రీడలు, విద్య, ఆరోగ్యం, ఆర్థిక చేర్చింపు, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టి, దేశ నిర్మాణానికి తోడ్పడుతోంది. గచ్చిబౌలిలోని ఈ అకాడమీ 17 ఇండోర్ కోర్టులు, జిమ్నేషియం, నివాస సదుపాయాలతో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోంది. ఇప్పటివరకు 2,000 మంది క్రీడాకారులు, 200 మంది కోచ్‌లు శిక్షణ పొందారు. ఇక్కడి నుంచి సైనా నెహ్వాల్, పి.వి.సింధు, కిదాంబి శ్రీకాంత్ వంటి ప్రపంచ స్థాయి క్రీడాకారులు వెలుగులోకి వచ్చారు. కోటక్ మహీంద్రా బ్యాంక్ గురించి: 1985లో స్థాపించబడిన కోటక్ మహీంద్రా గ్రూప్, భారత్‌లో అగ్రగామి ఆర్థిక సేవల సంస్థ. 2003లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతితో బ్యాంక్‌గా మారిన ఈ సంస్థ, ప్రస్తుతం దేశవ్యాప్తంగా 2,068 బ్రాంచ్‌లు, 3,337 ATMలతో సేవలు అందిస్తోంది.

## విద్యుత్ఘాతంలో ప్రమాదంలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు వెంటనే పరిహారం ఇవ్వాలి..

**● బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్..**





**శేరిలింగంపల్లి ఆగస్టు 19 సమయం న్యూస్.:** రామంతపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన శ్రీ కృష్ణాష్టమి శోభాయాత్ర వేడుకలలో విద్యుత్ షాక్ తో ఆరుగురు మృతి చెందారని వారికి వెంటనే ప్రభుత్వం స్పందించి పరిహారం చెల్లించాలని బీసీఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు,పింజర్ల కృష్ణ యాదవ్, చిట్టబోయిన సురేష్ యాదవ్ మరణించారని హాస్పటల్లో చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలన్నారు, విద్యుత్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారి వలన ఇంత మంది ప్రాణాలు పోయాయని చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకోవాలి ప్రభుత్వానికి బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు,అఖిల భారత యాదవ మహాసభ, గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు మద్దతుగా బంధుమిత్రులతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రోడ్డుపై ఆందోళనకు దిగి రాస్తారోకో నిర్వహించారు. ప్రతి ఒక్క బాధిత కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం. కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాంతోపాటు విద్యుత్ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఇలాంటి అవాంచనీయ సంఘటనలు జరగడం దురదృష్టకరమని చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మరణించిన వారికి న్యాయం జరగకపోతే వారికి న్యాయం జరిగేదాకా పోరాడుతామని మద్దతు పలికారు

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు.



**రాయపోల్,ఆగస్టు19:** నకిలీ విత్తనాలు, ఎరువులు, మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల తహసీల్దార్ కృష్ణమోహన్ హెచ్చరించారు. మంగళవారం మండలకేంద్రం రాయపోల్ లోని యాదాద్రి పర్టి లైజర్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా రికార్డుల స్టాక్,ఎరవులు,విత్తనాలు, పురుగు మందుల ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎటువంటి నకిలీ విత్తనాలు, ఎరువులు, నకిలీ పురుగు మందులు విక్రయించడానికి వీల్లేదని, అటువంటి వారిపై పూర్తిగా నిఘా ఉంచామని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సరైన ధరలకు సరైన మందుల ను, ఎరువులను విత్తనాలను విక్రయించాలన్నారు. డీలర్లందరూ విత్తనాలు అమ్మిన రైతులకి రశీదు తప్పకుండా ఇవ్వాలన్నారు. నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని సూచించారు. అధిక ధరలకు విత్తనాలను, ఎరువులను అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. లేనిపక్షంలో చట్టపర మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈయన వెంట ఆర్ఐ రాజ మల్లు,డీలర్లు తదితరులు ఉన్నారు.

## గ్రానైట్ పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు

**రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు**



**ఖమ్మం ఆగస్ట్ 19 : ( సమయం న్యూస్ )** గ్రానైట్ పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు చేపట్టాలని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు పేర్కొన్నారు . మంగళవారం గ్రానైట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు టి. కోటేశ్వరావు అధ్యక్షతన హరిత గార్డెన్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు ప్రసంగించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సున్నా నాగేశ్వరరావు, సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు, టీజీఎస్ఎఫ్ నైట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యుగంధర్, కమర్తపు గోపాలరావు. మాజీ అధ్యక్షులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఉప్పల వెంకటరమణ, సారా నాగేశ్వరరావు, సీపీలు జిల్లా నాయకులు ఊంగు నర్సింహారావు, సీపీ(ఎంఎల్) మాస్టైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లులు మాట్లాడుతూ గ్రానైట్ పై పెంచిన రాయల్టీ, పర్మిట్, సీనరేస్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలనీ, 12 ఏళు బిబిగా రావాల్సిన సుమారు రూ.20 కోట్ల సబ్సిడ్ని వెంటనే విడుదల చేయాలని, వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన 40% సబ్సిడీని పునరుద్ధరించాలని, గ్రానైట్ ఉత్పత్తులపై 18% ఉన్న జీఎస్టీని 5% తగ్గించాలని కి హెక్టార్లలోపు క్వారీలకు షరతులు లేకుండా ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ ఇవ్వాలని సమావేశం డిమాండ్ చేశారు . సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు రాజారావు, తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదన్ని మాదినేని రమేష్ నాయకులు బండి రమేష్, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విష్ణు కళ్యాణం వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాస్, బోడపట్ల సుదర్శన్, జబ్బార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్ టీయూసీ రాష్ట్ర నాయకులు రామయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయు, గ్రానైట్ అసోసియేషన్ నాయకులు కమరపు గోపాలరావు, మోరంపుడ్ పరమేశ్వరరెడ్డి, బుగ్గవీటి శ్రీధర్, తెడ్డు రమేష్, వేముల రవి, కొనకంచి మల్లి, తమ్మినేని సాగర్, రియాజ్, బాదా రామ్మూర్తి, లాల్ ప్రతాప్, పెరుమాళ్లపల్లి రవికుమార్, రాంగోపాల్రెడ్డి, మాలినేది అనిచ్కుమార్, శ్వేరన్ పాల్గొన్నారు.

## జరిపేటి జైపాల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో భారీ ఎత్తున చేరికలు



**శేరిలింగంపల్లి ఆగస్టు 19 సమయం న్యూస్.:** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లెపు సురేంద్ర అధ్యక్షతన గచ్చిబౌలి డివిజన్ కు చెందిన పలు పార్టీలకు సంబంధించినటువంటి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోనికి చేరడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా నూతనంగా పార్టీలోకి చేరిన వారిని కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎం.రాజు, బి సురేష్, శ్రీకాంత్, నవీన్ ,రాజేష్, రామకృష్ణ, మహేందర్ ,తిరుపతి, నాగరాజు, అంజి, నరసింహ, ముత్యాలు, వీరప్ప, కమలాకర్, శివ, రాజు, అరవింద్, ప్రణవ్, సంతోష్, కిరణ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ లోనికి చేరడం జరిగింది.

# నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్ల ఎత్తివేత

**ఆరేడు గ్రామ శివారులో అరుదైన దృశ్యం**





**కామారెడ్డి, ఆగస్టు 19(సమయం న్యూస్):** కామారెడ్డి జిల్లా లోనినిజాంసాగర్ ప్రాజెక్ట్ పరిధిలోని ఆరేడు గ్రామ శివారులో సుమారు 35 ఏళ్ల క్రితం ఏర్పాటు చేశారు.ఏర్పాటు చేసిన వరదగేట్లు ఎప్పుడు కూడా నీటి విడుదల కోసం వాడలేదు.అయితే మంగళవారం రోజున ఈ గేట్లు ఎత్తివేయబడ్డాయి. అప్పటినుంచి ఇప్పటివరకు వాటిని ఎత్తే అవసరం రాకపోవడంతో గ్రామస్థులు గేట్ల ఎత్తివేతను ఆసక్తిగా వీక్షించారు.

**పనితీరును పరిశీలించిన అధికారులు**

వరదగేట్ల పనితీరును పరిశీలించేందుకు నీటిపారుదల శాఖ అధికారులు ఈ చర్య చేపట్టారు. గేట్లు ఎత్తిన వెంటనే దిగువకు నీటిని వదులుతున్నారు. ఈ సందర్భంగా సీఈ శ్రీనివాస్, ఈఈ సోలోమాన్, ఏఈలు ప్రత్యక్షంగా గేట్ల పనితీరును పర్యవేక్షించారు.

**గ్రామస్థుల ఆనందం - జ్ఞాపకాలు...** "ఎప్పుడో చిన్నతనంలో ఈ ప్రాజెక్ట్ వరద గేట్లు ఎత్తేటప్పుడు చూశాం ఇన్నేళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడే చూడగలిగాం" అంటూ గ్రామస్థులు చర్చించుకున్నారు.

**ప్రజలకు హెచ్చరికలు...** ఆరేడు వరదగేట్ల ద్వారా నీటిని వదులుతున్న నేపథ్యంలో సమీపంలోని ఆరేపల్లి, మర్పల్లి, లింగంపల్లి, అచ్చంపేట గ్రామాలకు చెందిన ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

# ఎరువుల కోసం రైతులకు ఇబ్బందులు రానీయవద్దు

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- ధర్మసాగర్ మండల కేంద్రంలోని పిఏసిఎస్ గోదాం,
- మన గ్రోమోర్ కేంద్రం వద్ద ఎరువులు,పురుగు మందులు,విత్తనాల విక్రయ
- ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**హనుమకొండఆగస్టు 19( సమయం న్యూస్).:** వ్యవసాయ సాగులో కావాల్సిన విత్తనాలు, యూరియా సహ ఇతర ఎరువులు, పురుగు మందుల కోసం పిఏసిఎస్, గ్రోమోర్ కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానీయకుండా తగిన చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులు, నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువులు పురుగు మందులు విత్తనాల గోదాం, మన గ్రోమోర్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం వద్ద యూరియా, ఇతర ఎరువులు, పురుగు మందులు, విత్తనాల విక్రయ ప్రక్రియను కలెక్టర్ దాదాపు నలభై నిమిషాల పాటు అక్కడే ఉండి పరిశీలించారు. పలు ఆధారాలతో యూరియాతోపాటు ఇతర ఎరువులు, పురుగు మందులు, విత్తనాల కోసం వచ్చిన రైతుల వివరాలను బయోమెట్రిక్ విధానంలో నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. పిఏసిఎస్, మన గ్రోమోర్ కేంద్రాలలో సరిపోను యూరియా సహా ఇతర ఎరువుల నిల్వలు ఉన్నాయా లేదా అని అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బయోమెట్రిక్ విధానంలో రైతుల వివరాలను త్వరగా నమోదు చేసి రైతులకు కావలసిన యూరియా సహా ఎరువులు, విత్తనాలు, పురుగుమందులను అందించాలన్నారు. బయోమెట్రిక్ సిగ్నల్స్ లేవనే కారణంగా రైతులకు ఇబ్బందులు రానీయవద్దని, బయోమెట్రిక్ సిగ్నల్స్ బాగుండే విధంగా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. యూరియా సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. యూరియా సరఫరా సక్రమంగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. యూరియా కొరత రానీయకుండా వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతులు కలెక్టర్ తో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, తహసిల్దార్ సదానందం, మండల వ్యవసాయ అధికారి రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కీలక ఖనిజాల అన్వేషణలో సింగరేణి బంగారు" అడుగు

**హైదరాబాద్ ఆగస్టు19( సమయం న్యూస్).** ేలంలో కర్ణాటక దేవదుర్గ్ లోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ దక్కించుకున్న సింగరేణిసింగరేణి చరిత్రలో తొలిసారిగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశంభవిష్యత్ లో మైనింగ్ చేసే సమయంలో 37.75 శాతం రాయల్టీ పొందనున్న సంస్థసింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ వెల్లడిరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమం త్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు అభినందనలుసింగరేణి భవన్, ఆగస్టు 19, 2025సింగరేణి సంస్థ కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం కార్యరూపం దాల్చింది. కర్ణాటకలోని దేవ దుర్గ్ లోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని గనుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఆన్లైన్ వేలంలో 37.75 శాతం రాయల్టీ ని కోట్ చేయడం ద్వారా సింగరేణి ఎల్-1 బిడ్డర్గా నిలిచినట్లు సంస్థ సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ మంగళవారం తెలిపారు. తద్వారా కీలక ఖనిజాన్వేషణలో సింగరేణి శుభారంభం చేసినట్లు అయిందన్నారు. సింగరేణిని ఇతర రంగాల్లోకి విస్తరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా చేస్తున్న ప్రయత్నంలో తొలి విజయాన్ని సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో ఈ గనుల్లో అన్వేషణను పూర్తి చేస్తామన్నారు.

**త్వరలోనే కర్ణాటకలో సింగరేణి అన్వేషణ....** కర్ణాటక దేవదుర్గ్ లోని బంగారం, రాగి నిక్షేపాలు ఉన్న ఈ ప్రాంతంలో సింగరేణి అన్వేషణ విభాగం ఆధ్వర్యంలో త్వరలో పరిశోధన చేయనుంది. వివిధ రకాల అన్వేషణల అనంతరం తుది ఫలితాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం కేంద్రం ఈ గనులను మైనింగ్ కోసం వేలంలో వేస్తుంది. ఆ గనులను సింగరేణి లేదా ఇతర సంస్థలు దక్కించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ గనులను మైనింగ్ కోసం దక్కించుకున్న సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లిం చాల్సిన రాయల్టీలో 37.75 శాతాన్ని ఆ గని జీవిత కాలం పాటు సింగరేణికి చెల్లించాల్సి ఉంటుంది. కోసం సు మారు 90 కోట్ల రూపాయలు వ్యయం అవుతుండగా.. అం దులో రూ.20 కోట్లను కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ గా చెల్లిస్తుంది.

**రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అభినందనలు**

బొగ్గు మైనింగ్ లో 136 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థ తొలిసారిగా బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ను వేలం ద్వారా దక్కించుకోవడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు తమ హర్షం ప్రకటించారు. సింగరేణి సంస్థ తనకున్న అపారమైన అన్వేషణ అనుభవం, బొగ్గు తవ్వకం అనుభవంతో కీలక ఖనిజాల అన్వేషణలోనూ దేశంలో ఒక అగ్రగామి సంస్థగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో సింగరేణి అంతర్జాతీయ సంస్థగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సంస్థ సీఎండీ శ్రీ ఎన్.బలరామ్కు, ఉద్యోగులందరికీ అభినందనలు తెలియజేశారు.

**మూడు గనుల వేలంలో పాల్గొన్న సింగరేణి...** కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 13వ తేదీన మొత్తం 13 కీలక ఖనిజాల అన్వేషణ లైసెన్స్ ల కోసం వేలం ప్రక్రియను ప్రారంభించింది. ఇందులో సింగరేణి సంస్థ పాలుపంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలో అన్వేషణకు అనువైన బ్లాక్లపై సింగరేణి నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి అధ్యయనం చేయడం జరిగింది. అనంతరం మధ్య ప్రదేశ్ లోని పదార్ లోని ప్లాటినమ్ గ్రూప్ ఎలిమెంట్స్ బ్లాక్, ఆంధ్రప్రదేశ్ లోని చంద్రగిరి వద్ద ఉన్న ఒంటిల్లులోని రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ బ్లాక్, కర్ణాటకలోని బంగారం, రాగి బ్లాక్లు తమకు అనువైనవని గుర్తించడం జరిగింది. వీటి కోసం ఈ నెల 13, 14, 19 తేదీల్లో కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ వేలం నిర్వహించింది. ఇందులో ఈ నెల 19వ తేదీన జరిగిన వేలంలో కర్ణాటకలోని దేవదుర్గ్లోని బంగారం, రాగి బ్లాక్ల అన్వేషణ లైసెన్స్ను సింగరేణి దక్కించుకోవడం విశేషం.

–చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్

# రాజీవ్ గృహకల్పలో అక్రమంగా ఇండ్లను కబ్జాకు గురిచేసిన వారిపై సీఎంకు ఫిర్యాదు

**రేవంతన్న యువసేన**



**శేరిలింగంపల్లి ఆగస్టు 19 సమయం న్యూస్. :** నేడు గచ్చిబౌలికి రిజిస్టార్ కార్యాలయం ప్రారంభోత్సవాలకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శేరిలింగంపల్లి 106 డివిజన్ లోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఇండ్లను, ఇతర రాజకీయ నాయకులు. గల్లీ లీడర్లు. 2014 నుండి అవినీతికి రాజీవ్ గృహకల్పను నిలయంగా మార్చి ఓట్ల కోసం ఓటు బ్యాంకుగా మార్చుకోవడానికి ఆడిన నాటకం ప్రజలందరికీ తెలుసని ఓట్లేస్తే మీరు డబల్ ఇండ్లు కట్టుకోవచ్చని అనుమతులు ఇచ్చిన సదరు వ్యక్తులపై రేవంతన్న యువసేన దళం బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తున్నట్లు సమాచారం, ఇక్కడి స్థలాలు అక్కడే కబ్జాలకు గురి చేయడంతో అక్కడ నివసించే ప్రజలకు పార్కింగ్ స్థలాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్న ఎమ్మెల్యే.కార్పొరేటర్ పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు 10 సంవత్సరాల నుండి వస్తున్న నేటి వరకు పట్టించుకోని పరిష్కారం చేయలేదని తెలుస్తోంది, ఒకరు అవినీతికి పాల్పడుతుంటే మరొకరు నేనుండగలను నీకు మద్దతుగా నువ్వు చెయ్యి అని సపోర్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ముక్కు మీద వేలు ఏసుకుంటున్నారు, సమాజంలో ఇలాంటి చీడ పురుగులను ఏరి వేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సరియైన సమాధానం చెప్పి చర్యలు తీసుకుంటారని రేవంతన్న యువసేన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది, ఇందులో కాంగ్రెస్, టిఆర్ఎస్, చోటా మోటా లీడర్లు అపార్ట్మెంట్లలో ఉన్న కొంతమంది ఖాళీ స్థలాలను ఆక్రమించుకొని అద్దెలకు ఇచ్చుకుంటున్న వైనం ప్రజలందరికీ తెలిసిందేనని, ఏమిటని ప్రశ్నిస్తే నా ఇష్టం ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకో అని సమాధానాలు చెప్పుకోవడం సిగ్గుచేటుగా ఉందన్నారు, ఈ విషయమై ఊరికే వదలకుండా హైకోర్టు దృష్టికి తీసుకువచ్చి కేసులు నమోదు చేసి జమ చేసినది మొత్తం ఖర్చులకే సరిపోయేలా చట్టం చర్యలు తీసుకుంటుందని రేవంతన్న యువసేన స్పష్టంగా తెలిపింది, నిజమైన నాయకులైతే రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరికి వచ్చి సమాధానం చెప్పాలని లేని పక్షంలో ఇంట్లో పడుకోవాలని యువసేన ఆరోపించింది,

# రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళ గౌరీ పూజ

- శ్రావణ మంగళవారం సందర్భంగా ఏర్పాటు
- ఆలయ అర్చకులు శ్రీనివాస భార్గవ



**పటాన్ చెరు,జిన్నారం, ఆగస్టు 19 (సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా జన్నారం మండలం పరిధిలోని జగ్గం పేట గ్రామంలో గల రేణుక ఎల్లమ్మ లయంలో శ్రావణమాసం పురస్కరించుకొని మంగళవారం రోజున మంగళ గౌరీ వ్రత పూజ ఆలయ అర్చకుడు శ్రీనివాస భార్గవ నిర్వహించారు. ఆలయంలో ఉదయం పంచామృత అభిషేకాల అనంతరం మంగళ గౌరీ మాతగా అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీనివాస్ భార్గవ్ మాట్లాడుతూ ఆలయానికి పరిసర గ్రామాల నుంచి వచ్చిన మహిళ మంగళ గౌరీ వ్రత పూజలు నిర్వహించి, అమ్మవారికి గాజులు అలంకరించారు. మహిళా భక్తులచే కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణ చేయించామన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి అన్న ప్రసాద వితరణను ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయానికి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణం సంతరించుకుంది.

# ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, ఆగస్టు 19,(సమయం న్యూస్) :** నియోజకవర్గంలోని ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ పటాన్ చెరు వారి ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఫోటోగ్రాఫర్లకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకున్నప్పుడే మనుగడ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అనిల్, ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి, మాజీ అధ్యక్షులు కృష్ణ యాదవ్, ప్రతినిధులు శంకర్, మహిపాల్ రెడ్డి, పవన్, సునీల్, అనిల్,

# యూరియా అధికంగా వాడటం ప్రమాదకరం

**జిల్లా వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస్**

**యూరియా బస్తాలు నిల్వ ఉండటం వల్ల నత్రజని పోషకం ఆవిరైపోతుంది**

**పెద్దపల్లి, ఆగస్టు 19( సమయం న్యూస్) :** యూరియా అధికంగా వాడటం ప్రమాదకరమని, యూరియా నిల్వ ఉంచరాదని, ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే రైతులకు కొనుగోలు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూరియా బస్తాలను ముందస్తుగా కొనుగోలు చేసి ఇళ్లలో నిల్వ చేసుకుంటే ఎరువు గాలిలో కలసిపోయే స్వభావం వలన దానిలో గల నత్రజని పోషకం అవిరైపోతుందని అట్టి బస్తాలను వాడినప్పుడు మొక్కకు నత్రజని పోషకం సరిగా అందక దిగుబడులు బాగా తగ్గిపోతాయని అన్నారు 45 కిలోల యూరియా బస్తాలో 20 కిలోల నత్రజని. పోషకం ఉంటుందని, బస్తాలు ముందస్తుగా కొన్ని నిల్వ చేసు కుంటే ఈ 20 కిలోలు నత్రజని పోషకం ఆవిరి అయిపో తాయని అన్నారు.యూరియా బస్తాలు ఇండ్లలో నిల్వ చేసు కుంటే గాల్లో కలిసి పోతున్నప్పుడు, ఘాటైన ప్రమా దకరమైన విషవాయువు విడుదలవుతుందని, దీని వలన ముక్కు మంట, జలుబు, దగ్గు, గొంతు నొప్పి ఇతర శ్వాసకోశ వ్యాధులు వస్తాయని అన్నారు. ప్రస్తుత డోసు ఎంత అవసరం ఉందో అంత మేరకే యూరియా కొనుగోలు చేసి వాడుకోవాలని, ముందస్తుగా కొని నిల్వ చేసుకొని డబ్బు లు వృధా, మీ ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని అన్నారు.యూరియాను ఒకేసారి పెద్ద మొత్తంలో అంటే ఎకరానికి ఒక బస్తా చొప్పున ఒకేసారి వేస్తే, మొక్క విపరీతంగా ముదిరాకు పచ్చలోకి వచ్చి, చీడ పీడలను ఆకర్షిస్తుందని, పంట కాలం, సాగు ఖర్చు పెరిగిపోతుందని, పూత ఖాతా, పంట దిగుబడి తగ్గిపోతుందని అన్నారు. వరి పొలంలో

యూరియా వేసినప్పుడల్లా 15 లేదా 20 కిలోల యూరియాను పొడి ఇసుకలో కలిపి పంటకు సమంగా వేసుకోవాలి. అట్లా 15 రోజులకు ఓసారి చెప్పున 4 దఫాలు వేసుకోవాలని, చివరి దశలో యూరియా తో పాటు ఒక 20 కిలోల పొటాష్ కలిపి వేసుకుంటే సరిపోతుందని అన్నారు. యూరియా పంటకు ఎంత మంచి చేస్తుందో అధికంగా వాడితే అంతకంటే ప్రమాదకరమైందని రైతులు తెలుసు కోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పోల్స్ పై ఉన్న కేబుల్ వైర్ ను తొలగించండి.

- టి జి ఎన్ పి డి సి ఎల్ సి ఎం డి వరుణ్ రెడ్డి.
- విదియ కాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు దిశ నిర్దేశం జారీ చేశారు.

**మహబూబ్ నగర్ ఆగస్టు19( సమయం న్యూస్). :** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ కార్పోరేట్ కార్యాలయం, విద్యుత్ భవన్ హన్మకొండ లో నేడు సంస్థ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి గారు 16 సర్కిళ్ల ఆపరేషన్, టెక్నికల్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి గారు మాట్లాడుతూ..... గత ఏడాది నుంచి పోల్ ల పైన ఉన్న కేబుల్ వైర్లు తొలగించమని కేబుల్ ఆపరేటర్లకు విన్నవించిన పట్టించుకోవడం లేదని, విద్యుత్ ప్రమాదాల జరుగుతున్నాయని ,అందుకు అనుగుణంగా కేబుల్ వైర్లు రి-అలైన్మెంట్ చేసుకోవాలని లేని యెడల తొలగించాలని 16 సర్కిళ్ల ఎస్ .ఈ లను ఆదేశించారు . గుత్తులుగా కేబుల్ వైర్లు ఉండటం చేత ప్రమాదాలు జరుగుతున్నాయని, మొదట ప్రజల భద్రత ముఖ్యమని పేర్కొన్నారు . చక్కగా ఒక పద్ధతి ప్రకారం కేబుల్ వైర్లు అమర్చుకోవాలని సూచించారు . లేని యెడల తొలగించాలని స్పష్టం చేశారు . అలాగే వినాయక విగ్రహాల తయారీ కేంద్రాలను సందర్శించాలని ప్రమాద భరితంగా ఉన్న లైన్ ల క్లియరెన్స్ చేపట్టాలని అన్నారు . రోజు రోజు కు విగ్రహాల ఎత్తు పెంచి విగ్రహాల తయారు చేస్తున్నారని అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు . ఎత్తు గల విగ్రహాల తరలింపు సమయంలో లైన్లకు తగలకుండా లైన్ ల డిస్ - కనేకనెక్షన్ చేయాలనీ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు . దుర్గ మాత పండుగ కూడా త్వరలో వస్తుంది కనుక జాగ్రత్త వహించాలని అన్నారు . వినాయక నిమజ్జన రూట్ లన్ని తనిఖీ చేపట్టాలని అన్నారు . రూట్ క్లియరెన్స్ ఉండేలా ఇప్పటినుండే సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు . వినాయక మండపాలు పెట్టె సభ్యులతో మాట్లాడి విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలని 16 సర్కిళ్ల ఎస్ .ఈ ల కు చెప్పారు . అందరి సమన్వయంతో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు వివరిస్తూ పండుగలను దిగ్విజయంగా పూర్తి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో 16 సర్కిళ్ల SE,DE ఆపరేషన్, DE టెక్నికల్ అధికారులు పాల్గొన్నారు .

# ఖరీఫ్ సీజన్ సి ఎం ఆర్ టార్గెట్ ను సెప్టెంబర్12 లోగా పూర్తిచేయండి.

జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు.



**సూర్యాపేట19( సమయం న్యూస్).:** 2024-25 ఖరీఫ్ సీజన్ సి ఎం ఆర్ బకాయిలను సెప్టెంబర్ 12 నాటికి పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఆదేశించారు.అదనపు కలెక్టర్ ఛాంబర్ నందు మిల్లర్లతో, పౌర సరఫరా శాఖ అధికారులతో మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 ఖరీఫ్ సీజన్ కి చెందిన వడ్లను వేగవంతంగా మిల్లింగ్ చేసి ఇచ్చిన గడువు లోగా సి ఎం ఆర్ పూర్తి చేయాలని సూచించారు. పౌర సరఫరా అధికారులు మిల్లులలో తనిఖీలు చేపట్టాలని అలాగే రోజు వారి నివేదికలను తమకి సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశం లో డి ఎస్ ఒ మోహన్ బాబు, ఏ ఎస్ ఒ శ్రీనివాసరెడ్డి,డి టి రాజశేఖర్,ఆర్ ఐ లు శ్రీకాంత్, ప్రమోద్,మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా లో పలు ప్రాంతాల్లో పాఠశాల ,ఆసుపత్రులు అకస్మిక తనిఖీ చేసిన ఐ టి డి ఏ పి ఆర్‌చిత్ర మిశ్రా.





**భూపాల పల్లి ఆగస్టు19( సమయం న్యూస్).:** మంగళవారం ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు పాఠశాలలు మరియు ఆసుపత్రిలను ప్రాంతీయ సమన్వయకర్త హరిసింగ్, అసిస్టెంట్ గిరిజన అభివృద్ధి అధికారి క్షేత్రీయ, బాలికా అభివృద్ధి అధికారి సుగుణ మరియు సంబంధిత వైద్య అధికారితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు

1. ఎస్టీ బాలుర హాస్టల్ గొల్లబుధరం
2. తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకులం రెసిడెన్షియల్ స్కూల్ బాలికల కాటారం
3. తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకులం రెసిడెన్షియల్ స్కూల్ బాలుర కాటారం
4. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాటారం
5. ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలుర పెగసపల్లి

మరమ్మతులు, అసంపూర్ణ భవనాల మంజూరు, సమగ్ర మరమ్మతులు, స్టాక్‌ల సాధారణ తనిఖీ, రిజిస్టర్‌లు మరియు పనితీరు తనిఖీ చేయబడ్డాయి. స్టోర్ రూమ్‌తో పాటు ఆహారం, పారిశుద్ధ్యం అన్నీ పరిశీలించి మరియు సంబంధిత ప్రిన్సిపాల్‌లు మరియు ప్రధానోపాధ్యాయులు పాఠశాలలు నిర్వహణ, నాణ్యమైన ఆహారాన్ని అందించడంపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు ను పరిశీలించిన కలెక్టర్
- ప్రస్తుత నీటి నిల్వ, ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో తదితర అంశాల పై ఆరా



**అంతర్గం ఆగస్టు19( సమయం న్యూస్) :** ఎల్లంపల్లి రిజర్వాయర్ లో నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం లోని ఎల్లంపల్లి రిజర్వాయర్ ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎల్లంపల్లి రిజర్వాయర్ లో ఉన్న నీటి నిల్వ ఎంత ఉంది? ఇన్ ఫ్లో ఎంత ఉంది? ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం ఎంత? వంటి వివరాలను నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఆరా తీశారు.ప్రస్తుతం 35 గేట్ల ద్వారా ఎల్లంపల్లి నుంచి దిగువకు వరద విడుదల చేస్తున్నామని అధికారులు తెలిపారు.ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టు నుంచి భారీ ఎత్తున వరద వస్తున్నందున ఎల్లంపల్లి దిగువకు నీరు విడుదల చేస్తున్నామని, ప్రాజెక్టు దిగువన గోదావరి నది పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువుల కాపర్లు, గొర్రెల కాపర్లు, చేపలు పట్టేవారు రైతులు సామాన్య ప్రజలు నది దాటే ప్రయత్నం చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులో నీటి నిల్వ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎగువ నుంచి వస్తున్న వరద ఆధారంగా ఎప్పటికప్పుడు దిగువకు నీరు విడుదల చేయాలని కలెక్టర్ సూచించారు. డ్యాం గేట్లను పరిశీలించి వాటి నిర్వహణను పర్యవేక్షించారు. నీటి విడుదల అంశాలు రెగ్యులర్ గా ప్రెస్ కు విడుదల చేయాలని కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారులకు సూచించారు.

భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి రామగుండం మండలం లోని ముంపు ప్రాంతం మల్యాపూర్ గ్రామంలో పర్యటించి లోతట్టు ప్రాంతాలలో నీరు ఒకే చోట నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సీఈ సుధాకర్ రెడ్డి, ఎస్.ఈ. సత్యనారాయణ, డీఈ బుచ్చి బాబు, శరత్ బాబు,తహసిల్దార్ ఈశ్వర్, ఈ ఈ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిజాంసాగర్ ప్రాజెక్టును టూరిజం హబ్‌గా అభివృద్ధి

- కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పర్యటన



**కామారెడ్డి, ఆగస్టు 19(సమయం న్యూస్):** జిల్లాలోని ప్రముఖ జలాశయం నిజాంసాగర్ ప్రాజెక్టును పర్యాటక కేంద్రముగా తీర్చిదిద్దే పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రాజెక్టు పరిసరాలను పర్యటించారు. గోల్ బంగ్లా, గార్డెనింగ్, బోటింగ్ పాయింట్ వంటి ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

అధికారులతో సమీక్ష..ఈ సందర్భంగా కలెక్టర్‌తో పాటు సబ్ కలెక్టర్ కిరణ్మయి, నీటిపారుదల శాఖ సీఈ శ్రీనివాస్, ఈఈ సొలోమాన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, తహశీల్దార్ భిక్షపతి, ఎంపీడీవో గంగాధర్ శివకుమార్, ఏఈ సాకేత్ తదితర అధికారులు ఉన్నారు.ప్రాజెక్టులోకి ఎగువ నుంచి వస్తున్న నీటి ప్రవాహం దిగువకు వదులుతున్న నీటి పరిమాణం, వరద నియంత్రణ చర్యలపై కలెక్టర్ వివరాలు సేకరించారు.

కట్ట శుభ్రతపై ఆదేశాలు...ప్రాజెక్టు కట్ట వద్ద పిచ్చిమొక్కలు, వర్షపు నీరు నిల్వ కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కట్ట దృఢతను కాపాడుకోవడానికి ఇంజినీరింగ్ విభాగం ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

రూ. 10 కోట్లతో టూరిజం పనులు...గోల్ బంగ్లా వద్ద కొనసాగుతున్న టూరిజం అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్ - మొత్తం రూ. 10 కోట్ల వ్యయంతో ఈ పనులు కొనసాగుతున్నాయని, ఒక ఏడాదిలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పనులు పూర్తయ్యాక నిజాంసాగర్ పర్యాటక హబ్‌గా మారి పర్యాటకులను ఆకట్టుకుంటుందని కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు.

వరద గేట్ల పరిశీలన...తర్వాత కలెక్టర్ బృందం ఆరేడు గ్రామ శివారులోని 20 వరద గేట్లను పరిశీలించింది. మెయింటెనెన్స్‌లో భాగంగా ఇంజనీర్ల బృందం పనితీరును పరిశీలించేందుకే నీటి విడుదల చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. 34 ఏళ్ల క్రితం ఈ వరద గేట్ల ద్వారా నీటి విడుదల జరిగింది. ఇన్నేళ్ల తర్వాత ఈ ఏడాదే మరోసారి నీటిని విడుదల చేస్తున్నాం అని కలెక్టర్ గుర్తుచేశారు.

భారీ ఇన్‌ఫ్లో - జాగ్రత్త సూచనలు...ప్రస్తుతం నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 85 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, అదే స్థాయిలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారని కలెక్టర్ వెల్లడించారు. నీటి విడుదలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.మంజీరా పరీవాహక ప్రాంతంలోకి మత్స్యకారులు, రైతులు వెళ్లరాదని ప్రజలకు సూచనలు జారీ చేశారు

# నీరు పారుతున్నా రహదారు ల పై ప్రజలు ప్రయాణాలు చేయద్దు



**భూపాల పల్లీ ఆగస్టు19( సమయం న్యూస్).:** వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ప్రజలు నీరు పారుతున్న రహదారులపై ప్రయాణాలు చేయకుండా పటిష్ట నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం మహా ముత్తారం మండలంలోని ముత్తారం - యామనపల్లి కేశవాపూర్ - పెగడపల్లి గ్రామాల మధ్య ప్రవహిస్తున్న పెద్దవాగు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. పొంగుతున్న వాగులపై ప్రజలు ప్రయాణాలు చేయకుండా ట్రాక్టర్లు తో భారీ కేండింగ్ ఏర్పాటుతో పాటు రెవెన్యూ, పోలీస్, పంచాయతి శాఖల అధికారులు పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టే వరకు యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాగుల్లో చేపలు పెట్టేందుకు ప్రజలు వెళ్ళొద్దని సూచించారు. రహదారిపై నీళ్లు పారుతున్నందున ప్రజల రావాణా ఏ విధముగా చేస్తున్నారని పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అజాం నగర్ మీదుగా వెళ్తున్నారని ప్రయాణం చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు లేవని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ ఎం శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, పీఆర్ డిఈ రవీందర్, ఎంఈఓ రవీందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏ ఓ అనూష తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంఘ కళ్యాణ మండపం నిర్మాణ పనుల పరిశీలన

- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, ఆగస్టు 19,(సమయం న్యూస్) :** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గోకుల్ నగర్ లో నాలుగు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న యాదవ సంఘం కళ్యాణ మండపం పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరితగతిన పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొని వస్తామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రస్తుతం ఫాల్ సీలింగ్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఫంక్షన్ హాళ్లు నిర్మించాలన్న లక్ష్యంతో నియోజకవర్గం వ్యాప్తంగా కళ్యాణ మండపాలు నిర్మిస్తున్నామని తెలిపారు. పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని జిహెచ్ఎంసి ఏఈ శివకుమార్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు దేవయ్య యాదవ్, మేకల వెంకటేష్, శ్రీశైలం యాదవ్, మల్లేష్ యాదవ్, ప్రతినిధులు పాల్గొన్నారు.




# తిరిగి జట్టులోకి వచ్చిన జస్ప్రీత్ బుమ్రా

## శ్రేయాస్ అయ్యర్‌కు సెలక్టర్లు మొండిచేయి

## వైస్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంపిక

## ఆసియా కప్‌కు భారత జట్టు ప్రకటన

ఆసియా కప్ 2025 టోర్నీకి బీసీసీఐ సెలక్షన్ కమిటీ టీమ్‌ను ప్రకటించింది. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఆసియా కప్ ప్రారంభంకానుంది. టీ20 ఫార్మాట్‌లో జరుగుతున్న ఈ టోర్నీకి ఎంతో ఉత్కంఠ తరువాత టీమ్‌ను ఎంపిక చేశారు. ముంబైలో వాతావరణం సరిగా లేకపోవడంతో టీమ్ ఎంపిక ఆలస్యమైంది. టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు జట్టులో చోటు కల్పిస్తూ.. వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ఐపీఎల్‌లో అదరగొట్టిన శ్రేయాస్ అయ్యర్‌కు సెలక్టర్లు షాకిచ్చారు. కచ్చితంగా టీమ్‌లో ఉంటాడని భావించిన యశస్వి జైస్వాల్‌ను కూడా పక్కనపెట్టారు. జైస్వాల్‌ను స్టాండ్ బై ప్లేయరగా ఎంపిక చేశారు. జితేష్ శర్మ రెండో వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. జస్ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి వచ్చాడు. ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో అదరగొట్టిన సిరాజ్ పేరును కూడా పరిగణలోకి తీసుకోలేదు. జైస్వాల్‌తోపాటు ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్‌ను ఎంపిక చేశారు. ఈ టోర్నీ మొదట భారత్ వేదికగా జరగాల్సి ఉంది. అయితే భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతల కారణంగా యుఎఈకి మార్చారు. డిఫెండింగ్ ఛాంపియన్స్ భారత్ సెప్టెంబర్ 10న దుబాయ్‌లో యూఏఈతో పోరుతో ఆసియా కప్ వేట ప్రారంభిస్తుంది. మూడు రోజుల తర్వాత అదే వేదికపై పాకిస్థాన్‌తో తలపడుతుంది. ఆసియా కప్‌కు టీమిండియా జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చకరవర్తి. అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్, హర్షిత్ రాణా, రింకూ సింగ్.

## శ్రేయస్ అయ్యర్ తప్పిదం లేదు

### అగార్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు



టీమిండియా వెటరన్ బ్యాటర్స్ శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కలేదు. ఐపీఎల్ 2025లో మెరుగైన ప్రదర్శన చేసినా.. అతనికి అవకాశం ఇవ్వకపోవడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఇదే విషయాన్ని అగార్కర్‌ను ప్రశ్నించగా.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అయ్యర్‌కు భారత టీ20 జట్టులో చోటు లేదని, అతని కోసం ఎవర్నీ తప్పించాలని ప్రశ్నించాడు. ఈ విషయంలో శ్రేయస్ అయ్యర్ తప్పిదం లేదని, తమ తప్పు కూడా లేదన్నాడు. జట్టులోకి 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేయగలమన్నాడు. 'శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్‌లు తప్పని పరిస్థితుల్లో జట్టులో చోటు కోల్పోవాల్సి వచ్చింది. యశస్వి జైస్వాల్ అవకాశం కోసం వేచి చూడటం దురదృష్టకరం. అభిషేక్ శర్మ ఓపెనర్‌గా అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. అంతేకాకుండా అతని వల్ల టీమిండియాకు ఎక్స్‌ట్రా బౌలింగ్ ఆప్షన్ లభిస్తోంది. శ్రేయస్ అయ్యర్ పరిస్థితి కూడా దురదృష్టకరమే. శ్రేయస్ అయ్యర్ కోసం జట్టులో ఎవర్నీ తప్పించాలి? మీరే చెప్పండి? ఈ విషయంలో శ్రేయస్ అయ్యర్ తప్పిదం లేదు. అదే సమయంలో మా తప్పు కూడా లేదు. మేం కేవలం 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేయగలం. ప్రస్తుత పరిస్థితుల్లో శ్రేయస్ అయ్యర్ తన అవకాశం కోసం ఎదురు చూడాల్సిందే.'అని అగార్కర్ చెప్పుకొచ్చాడు. మరోవైపు సంజూ శాంసన్ గురించి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు. 'టీ20 జట్టును ఎంపిక చేసేటప్పుడు ఐపీఎల్ ప్రదర్శనలను కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. కొన్ని టెస్ట్ సిరీస్‌ల కారణంగా.. టీ20ల్లో చాలా మంది ఆటగాళ్లు ఆడాల్సి వచ్చింది. దాంతో టెస్ట్ క్రికెట్ ఆడే ఆటగాళ్ల టీ20 సామర్థ్యం తగ్గినట్లు కాదు. శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్‌లు టీ20 ఫార్మాట్‌కు అందుబాటులో లేనప్పుడు సంజూ శాంసన్, అభిషేక్ ఓపెనర్లుగా బరిలోకి దిగారు. అభిషేక్ అద్భుతమైన ప్రదర్శన తనను పక్కన పెట్టలేని పరిస్థితిని తీసుకొచ్చాడు. అంతేకాకుండా అతని ద్వారా టీమిండియాకు అదనపు బౌలింగ్ ఆప్షన్ లభిస్తోంది. సెలెక్షన్ కమీటీగా 15 మందిని ఎంపిక చేయడం మా పని. బ్యాటింగ్ లైనప్ ఎంచుకోవడం టీమిండియా మేనేజ్‌మెంట్ తలనొప్పి. టీ20 క్రికెట్‌లో భారత్‌కు చాలా డెప్త్, ఆప్షన్స్ ఉన్నాయి.'అని చెప్పుకొచ్చాడు. అగార్కర్ కామెంట్స్‌ను బట్టి చూస్తే శుభ్‌మన్ గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడనిపిస్తోంది. అదే జరిగితే సంజూ శాంసన్ బెంచ్‌కే పరిమితమయ్యే అవకాశాలు ఉన్నాయి.

## 2024 ఫైనల్లో బౌండరీ రోప్ జరిపారు

### అంబటి రాయుడు సంచలన ఆరోపణలు



గతేడాది జరిగిన టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్లో టీమిండియా విజేతగా నిలిచింది. సౌతాఫ్రికాతో ఉత్కంఠగా సాగిన ఫైనల్లో సూర్యకుమార్ యాదవ్ స్టన్నింగ్ క్యాచ్‌తో చిరస్మరణీయ విజయాన్నందుకుంది. 11 ఏళ్ల ఐసీసీ టైటిల్ నిరీక్షణకు రోహిత్ సేన తెరదించింది. అయితే బౌండరీ లైన్‌పై సూర్య పట్టిన మ్యాచ్ విన్నింగ్ క్యాచ్‌పై అప్పట్లో తీవ్ర దుమారం రేగింది. అది క్లియర్ సిక్స్ అని కొందరంటే.. ఔట్ అని మరికొందరు కామెంట్ చేశారు. ఇంకొందరు బౌండరీ రోప్ జరిపారని ఆరోపించారు. సరిగ్గా ఏడాది తర్వాత ఈ క్యాచ్ వెనుక ఉన్న మిస్టరీని టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు వెల్లడించాడు. ఆ ఫైనల్ మ్యాచ్‌కు అంబటి రాయుడు కామెంటేటర్‌గా వ్యవహరించాడు. తాజాగా ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో సూర్య క్యాచ్‌పై రాయుడు స్పందించాడు. కామెంటేటర్ల సౌకర్యం కోసం బ్రాడ్ కాస్టర్స్ సిబ్బంది బౌండరీ లైన్ జరిపారని చెప్పాడు.'ఆ ఫైనల్ మ్యాచ్ బ్రేక్ సమయంలో వరల్డ్ ఫీడ్ కామెంటేటర్ల సౌకర్యం కోసం బౌండరీ రోప్‌ను వెనక్కి జరిపి ఒక కుర్చీ, స్క్రీన్ ఏర్పాటు చేశారు. మ్యాచ్ తిరిగి ప్రారంభమయ్యేముందు కుర్చీ, స్క్రీన్ తీసేసిన సిబ్బంది రోప్‌ను తిరిగి సెట్ చేయడం మర్చిపోయారు. అలా ఎవరికి తెలియకుండానే బౌండరీ సైజ్ పెరిగిపోయింది. ఈ విషయాన్ని మేం కామెంట్రీ బాక్స్ నుంచి గమనించాం. అదంతా దేవుడి ప్లాన్‌లా అనిపించింది.

బౌండరీ లైన్ జరపకుండా ఉంచితే మాత్రం సూర్య పట్టిన ఆ క్యాచ్ సిక్స్ అయ్యేదా? అంటే కచ్చితంగా చెప్పలేను. ఎందుకంటే సూర్య ఇంకాస్త ముందు నుంచి పరుగెత్తి క్యాచ్ పట్టేవాడేమో. ఏది ఏమైనా సూర్య పట్టిన క్యాచ్ విషయంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. అది క్లియర్ క్యాచ్. ఆ రోజు లక్ భారత్‌వైపు ఉంది.'అని రాయుడు చెప్పుకొచ్చాడు. ప్రపంచకప్ విజయానంతరం వివాదాస్పదంగా మారిన ఈ క్యాచ్‌పై రాయుడి మాటలతో క్లారిటీ వచ్చేసింది. డేవిడ్ మిల్లర్ కొట్టిన భారీ షాట్‌ను సూర్య బౌండరీ లైన్‌పై అందుకున్నాడు. ఈ క్యాచ్ మ్యాచ్‌ను భారత్‌వైపు మలుపు తిప్పింది.

#### భారత క్రికెట్‌లో కోహ్లిది మరో స్థాయి!

భారత క్రికెట్ చరిత్రలో విరాట్ కోహ్లీ ఒక అసాధారణ వ్యక్తిత్వమని, ఒక అద్భుతమని మాజీ టీమ్?ఇండియా క్రికెటర్ అంబటి రాయుడు ప్రశంసించాడు. విరాట్? కోహ్లీకి నైపుణ్యంతో పాటు, ఫిట్‌నెస్ అదనపు బలమని అతడు కొనియాడాడు. ఈ మేరకు పాడ్?కాస్ట్?లో పలు వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి. విరాట్ కోహ్లీ టీమ్‌ఇండియా కోసం ఎంతో చేశాడు. అతడిలా మరెవ్వరూ చేయలేదు. భారత జట్టు రాబోయే వందేళ్లలో ఆధిపత్యం చెలాయించేలా బాటలు వేశాడు. అతడికి ఎంతో నైపుణ్యం ఉంది. దాంతోపాటు చక్కటి ఫిట్‌నెస్ అతడి సొంతం. ఫిజికల్‌గా ఫిట్‌గా ఉంటే మానసికంగా కూడా బలంగా తయారవుతారు. ఇది క్రికెట్‌కు ఎంతో అవసరం. కోహ్లీ కేవలం మంచి బ్యాటర్ మాత్రమే కాదు. ఫిట్‌నెస్ విషయంలో అతడో మార్గదర్శి. అతడి వల్లే ఫిట్‌నెస్‌లో భారత జట్టు అత్యున్నత ప్రమాణాలను అందుకుంది. టాలెంట్ ఉన్న ప్రతి ఆటగాడికి ఫిట్‌నెస్‌ను జోడించడం ద్వారా టీమ్? ఇండియా నాణ్యత మరింత మెరుగైంది" అని అన్నాడు. కోహ్లీని ప్రశంసించిన రాయుడు, అతని టెస్టు రిటైర్మెంట్‌పై మాత్రం నిరాశ వ్యక్తం చేశాడు. "నా అభిప్రాయం ప్రకారం కోహ్లీ రిటైర్మెంట్ తీసుకోవడం చాలా తొందరపాటు నిర్ణయం. అతడు కచ్చితంగా ఇంకా ఆడాల్సింది. ముఖ్యంగా ఇంగ్లాండ్ సిరీస్‌లో అతడు ఉండాల్సింది. ఇంకా చాలా మ్యాచ్‌లు ఆడాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, ఫిట్‌నెస్ పరంగా చూసుకుంటే టీమ్? ఇండియాలో సగం మంది ఆటగాళ్లు కూడా అతడంత ఫిట్‌గా లేరు" అని రాయుడు తెలిపాడు. అదే సమయంలో, కోహ్లీ వ్యక్తిగత ఆనందమే తాను కూడా కోరుకుంటున్నానని తెలిపాడు. "కొన్నిసార్లు ప్రజలు భావిస్తారు, వందల సెంచరీలు కొట్టాడని, కోట్ల రూపాయలు సంపాదించాడని అందుకే సంతోషంగా ఉంటాడని. కానీ నిజంగా మనసారా సంతోషంగా ఉండటం వేరే విషయం. నేను కోరుకునేది అతడు ఎప్పుడూ సంతోషంగా ఉండాలని మాత్రమే" అని తెలిపాడు. అంబటి రాయుడు తన కెరీర్‌లో ఎక్కువ భాగం విరాట్ కెప్టెన్సీ కిందే ఆడారు. 55 వన్డేలు, ఆరు టీ20లు ఆడిన రాయుడు, చెన్నై సూపర్ కింగ్స్ , ముంబై ఇండియన్స్ తరఫున ఐపీఎల్‌లోనూ మంచి గుర్తింపు పొందారు. అందుకే కోహ్లీపై ఆయన కామెంట్స్?కు ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తోంది.

## షఫాలీ వర్మకు దక్కని అవకాశం

### వరల్డ్ కప్ జట్టు ప్రకటించిన బీసీసీఐ




ఈ ఏడాది జరగనున్న మహిళల ప్రపంచకప్ కోసం టీమ్‌ఇండియా సభ్యుల పేర్లను ప్రకటించింది భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ). స్వదేశంలో జరగనున్న ఈ టోర్నీకి 15 మంది సభ్యులతో కూడిన జట్టును కూర్పు చేసింది. ఈ జట్టుకు హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్ కాగా.. స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. అయితే ఈ టీమ్‌లో స్టార్ బ్యాటర్ షఫాలీ వర్మకు అవకాశం దక్కకపోవడం గమనార్హం. ఇటీవల ముగిసిన ఆస్ట్రేలియా పర్యటనలో షఫాలీ ఇండియా A జట్టులో భాగమైంది. కానీ ఆమె ఆడిన గత మూడు వన్డే మ్యాచ్‌లతో సహా ఆరు వైట్-బాల్ మ్యాచ్‌లలో పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. దీంతో షఫాలీ వర్మను పక్కన పెట్టనట్లు తెలుస్తోంది. అయితే టీమ్ విషయానికొస్తే.. అంచనాలకు తగ్గట్టుగానే జట్టు కూర్పు జరిగినట్లు తెలుస్తోంది. అందరూ ఆశ్చర్యకరంగా భావించే పెద్దపెద్ద మార్పులేవి జరగలేదు. ఆల్ రౌండర్ అమన్‌జోత్ కౌర్ ప్రస్తుతం గాయపడి బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (CoE)లో కోలుకుంటోంది. ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు ఆమెను ఎంపిక చేయలేదు. వరల్డ్ కప్ కోసం ఆమె ఫిట్ గా అవుతుందని భావిస్తున్నట్లు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ చెబుతోంది. మహిళల ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన టీమ్‌ఇండియా జట్టు ఇదే. హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతికా రావల్, హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, జెమిమా రోడ్రిగ్స్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతి రెడ్డి, రిచా ఘోష్ (వికెట్ కీపర్), క్రాంతి గౌడ్, అమంజోత్ కౌర్, రాధా యాదవ్, శ్రీ చరణి, యాస్తిక భాటియా (వికెట్ కీపర్), స్నేహ్ రాణా.

రిజర్వ్ ప్లేయర్స్: తేజల్ హసబ్నిస్, ప్రేమా రావల్, ప్రియా మిశ్రా, ఉమా చెత్రీ, మిన్ను మణి, సయాలి సత్ఘరే.

ప్రపంచ కప్‌తో పాటు ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కోసం భారత మహిళా జట్టును కూడా ప్రకటించింది బీసీసీఐ. అయితే ప్రపంచకప్ జట్టుతో పోలిస్తే ఆస్ట్రేలియా సిరీస్‌లో జట్టులో ఒకేఒక్క మార్పు జరిగింది. సయాలి సత్ఘరే ఈ సిరీస్ కోసం జట్టులో చేర్చారు.

ఆస్ట్రేలియా సిరీస్ కోసం ఎంపిక చేసిన భారత జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతీ రెడ్డి, రిచా ఘోష్ (వికెట్ కీపర్), క్రాంతి గౌడ్, సయాలీ చారియా సతారే (వికెట్ కీపర్), స్నేహ రానా.


## సెంచరీతో తొడగొట్టిన పృథ్వీ షా



బీసీసీఐ వద్దని పక్క పెట్టినా.. ఐపీఎల్ ఫ్రాంచైజీలు మాకొద్దంటూ తప్పించినా.. పృథ్వీ షా మాత్రం క్రికెట్‌లో ఎక్కడో ఒక చోట రాణించాలని కోరుకుంటూనే ఉన్నాడు. తన సత్తా చాటాలని తెగ ఆరాటపడుతున్నాడు. ఇప్పటికే తన సొంత రాష్ట్రం ముంబైను వదిలేసిన షా.. మహారాష్ట్ర తరపున బరిలోకి దిగాడు. అయితే, ఈ మార్పు తనకు కలపి వచ్చింది. బుచ్చిబాబు ట్రోఫీలో మహారాష్ట్ర తరపున పృథ్వీ షా అద్భుతమైన సెంచరీ సాధించాడు. షా తొలిసారి మహారాష్ట్ర జట్టు తరపున ఒక మ్యాచ్ ఆడాడు. అతను తన తొలి మ్యాచ్‌లోనే అద్భుతాలు చేశాడు. ఛత్తీస్‌గఢ్‌పై షా 111 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో షా 141 బంతులు ఆడాడు. అతని స్ట్రైక్ రేట్ 78 కంటే ఎక్కువగా ఉంది. అతను ఇన్నింగ్స్‌లో 15 ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టాడు. క్లిష్ట సమయంలో సెంచరీ చేయడం వల్ల పృథ్వీ షా ఇన్నింగ్స్ కూడా అద్భుతంగా ఉంది. మహారాష్ట్ర జట్టు బ్యాట్స్‌మెన్ పేక మేడల్లా పడిపోతున్నప్పుడు, షా దూకుడుగా బ్యాటింగ్ చేసి ప్రత్యర్థి బౌలర్లను వెనక్కి నెట్టాడు. మహారాష్ట్ర కేవలం 86 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. ఐదుగురు టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌లో నలుగురు 10, 4, 1, 0 మాత్రమే సాధించగలిగారు. రుతురాజ్ గైక్వాడ్ కూడా కేవలం 4 పరుగులు మాత్రమే చేయగలిగాడు. కానీ, షా దూకుడుగా బ్యాటింగ్ చేయడం ద్వారా మహారాష్ట్రను ఆటలో నిలబెట్టాడు. షా ఔట్ అయినప్పుడు, మహారాష్ట్ర స్కోరు 166 పరుగులు. అందులో అతని సహకారం 111 పరుగులు. పృథ్వీ షా ఇటీవల ముంబై దేశీయ జట్టును విడిచిపెట్టిన సంగతి తెలిసిందే. ఫిట్‌నెస్ సరిగా లేకపోవడంతో అతను రంజీ ట్రోఫీ నుంచి తొలగించబడ్డాడు. ఆ తర్వాత, షా ఒక కీలక నిర్ణయం తీసుకొని మహారాష్ట్ర జట్టులో చేరాడు. మొదటి మ్యాచ్‌లోనే తన క్లాస్‌ని చూపించాడు. పృథ్వీ షా పెద్ద లక్ష్యం టీమ్ ఇండియాకు తిరిగి రావడమే. అతను చాలా కాలంగా జట్టుకు దూరంగా ఉన్నాడు. అతను అలాంటి ఇన్నింగ్స్‌లు ఆడటం కొనసాగిస్తే, సెలెక్టర్లు అతన్ని మళ్ళీ ఎంపిక చేసుకోవడం తప్పనిసరి అవుతుంది.

# కాంతారా నుంచి కులశేఖర పాత్ర పరిచయం

కన్నడ నటుడు రిషభ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజాచిత్రం 'కాంతార చాప్టర్ -1 బ్లాక్ బస్టర్ మూవీ'కాంతార' సినిమాకు ప్రీక్వెల్ గా ఈ సినిమా రాబోతుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా ఇప్పటికే కథానాయిక రుక్మిణి వసంత్‌ని పరిచయం చేసిన చిత్రయూనిట్ తాజాగా మరో కీలక పాత్రను పరిచయం చేసింది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కులశేఖర పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించారు. ఈ పోస్టర్ చూస్తుంటే గుల్షన్ ఇందులో విలన్‌గా కనిపించబోతున్నట్లు- తెలుస్తుంది. హొంబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు- తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ భాషల్లో విడుదల చేయనున్నారు.








# థగ్ లైఫ్ ఫలితం.. నాన్నను దెబ్బతీయదు

## నటి శృతి హాసన్ కామెంట్స్

అగ్ర హీరోల సినిమాల్లో నటిస్తూ శ్రుతిహాసన్ హిట్‌లను సొంతం చేసుకుంటున్నారు. తాజాగా 'కూలీ' సినిమాతో ప్రేక్షకులను పలకరించి ఆకట్టుకున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం విజయాన్ని అందుకుంది. ఈసందర్భంగా హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రుతి తన తండ్రి కమల్‌హాసన్ గురించి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన ప్రభావం తనపై ఎంతో ఉందన్నారు. నేను కమల్ హాసన్ కుమార్తెగా పరిచయమయ్యాను. కాబట్టి నాపై ఆయన ప్రభావం చాలా ఉంటుంది. నా నటనను ఆయన యాక్టింగ్‌తో పోలుస్తుంటారు. కానీ దానివల్ల నేనెప్పుడూ ఇబ్బంది పడలేదు. ఆయన ఎప్పుడూ నావెంట ఉండడం నా అదృష్టంగా భావిస్తాను. ఇండస్ట్రీలోని ఎంతోమందిలో ఆయన స్ఫూర్తి నింపారు. నాన్న నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకోవచ్చు. ఎంత ఎదిగినా ఒదిగిఉండాలని ఆయన దగ్గర నుంచే నేర్చుకున్నాను' అని తెలిపారు. ఇక కమల్ హాసన్ నటించిన 'థగ్‌లైఫ్' మిశ్రమ ఫలితాలను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. దీనిపై శ్రుతిహాసన్ మాట్లాడుతూ.. బాక్సాఫీస్ నంబర్లు కమల్‌హాసన్‌ను ప్రభావితం చేయలేవని తెలిపారు. 'పదేళ్ల క్రితం ఇండస్ట్రీలో ఈ నంబర్ల ప్రస్తావన ఉండేది కాదు. మా నాన్న తన సొంత డబ్బు పెట్టి సినిమా తీసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆయనది నంబర్ల గురించి ఆలోచించే మనస్తత్వం కాదు. వాటి గురించి పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటారు' అని శ్రుతి హాసన్ వివరించారు.

# థామా హారర్ మూవీలో రష్మిక

స్త్రీ' 'భేదియా', 'ముంజ్యా' లాంటి హారర్ కామెడీ చిత్రాలను తెరకెక్కించిన బాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ మాడ్‌డాక్ ఫిలిమ్స్ మరో క్రేజీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ హారర్ యూనివర్స్‌లో రాబోతున్న తాజా చిత్రం 'థామా'. ఈ సినిమాకు ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తుండగా.. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా ప్రధనా పాత్రల్లో నటిస్తున్నారు. నవాజుద్దీన్ సిద్దిఖీ విలన్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే.. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా రాబోతున్నట్లు- తెలుస్తుంది. ఇక ఈ చిత్రంలో రష్మిక తడకా పాత్రలో కనిపించబోతుండగా.. ఆయుష్మాన్ ఖురానా అలోక్‌గా, నవాజుద్దీన్ సిద్దిఖీ యక్షసాన్‌గా, పరేశ్ రావల్ రామ్ బజాజ్ గోయెల్‌గా కనిపించబోతున్నారు.






# అనసూయ మేడం ఖాళీగా ఏం లేదట!

జబర్దస్త్ కామెడీ షో తో తెలుగు ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టిన ముద్దుగుమ్మ అనసూయ. చాలా తక్కువ సమయంలోనే హీరోయిన్స్ రేంజ్‌లో అనసూయకు గుర్తింపు దక్కింది. ఒక యాంకర్‌గా ఎప్పుడూ, ఎవరికీ రాని గుర్తింపును అనసూయ దక్కించుకుంది. జబర్దస్త్ షో లో యాంకరింగ్ చేసినందుకు గాను అనసూయ సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంది. ఈ ఏడాది పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమాలో ప్రత్యేక పాటలో కనిపించిన అనసూయ మరే సినిమాతోనూ ఈ ఏడాదిలో వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. గత ఏడాది పుష్ప 2 సినిమాలో కనిపించింది. పుష్ప 1 సినిమాలోని పాత్రతో పోల్చితే పుష్ప 2 లో అనసూయ పాత్ర పరిధి తగ్గిందని, అంతే కాకుండా స్క్రీన్ ప్రజెన్స్ చాలా వరకు తగ్గిందని ఆమె అభిమానులు అనుకున్నారు. అయినా కూడా పుష్ప తర్వాత అనసూయ రేంజ్ మరింతగా పెరుగుతుందని ఆశించిన అభిమానులకు నిరాశే మిగిలింది. సుకుమార్ అంతకు ముందు రంగస్థలం సినిమాలో ఈమెకు రంగమ్మత్త పాత్ర ఇవ్వడం ద్వారా ఒక్కసారిగా స్టార్‌ను చేశాడు. ఆ పాత్ర వల్లే అనసూయకు టాలీవుడ్‌లో పదుల సంఖ్యలో సినిమా ఆఫర్లు వచ్చాయి అనేది చాలా మంది చెప్పుకునే విషయం. రంగమ్మత్త వంటి పాత్రలను చేయాలని ఆశ పడుతున్న అనసూయకు పెద్దగా ఆఫర్లు రావడం లేదు అనేది చాలా మంది అభిప్రాయం. యాంకర్‌గా చాలా మంచి పేరు దక్కించుకున్న అనసూయ గత రెండేళ్లుగా పెద్ద సినిమాలు చేయడం లేదని, ప్రస్తుతం ఆమె చేతిలో సినిమాలు ఏమీ లేవనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో అనసూయ సన్నిహితులు క్లారిటీ ఇచ్చారు. అనసూయ మేడం సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నట్లు ఖాళీగా ఏమీ లేదని, ఆమె రెగ్యులర్‌గా సినిమాలు చేస్తున్నే ఉందని అన్నారు. ప్రస్తుతం ఈమె ఫ్లాష్ బ్యాక్, వోల్ఫ్ సినిమాల్లో నటిస్తుంది. ఆ సినిమాలు మాత్రమే కాకుండా ఆకష్ పూరి హీరోగా రూపొందుతున్న తల్వార్ అనే సినిమాలో కీలక పాత్రలో అనసూయ నటిస్తున్నట్లు సమాచారం అందుతోంది. ఇప్పటి వరకు ఆ పాత్రకు సంబంధించి ఎలాంటి అప్‌డేట్ లేదు. కానీ తల్వార్‌లో అనసూయ కీలక పాత్ర అని మాత్రం టాక్ వినిపిస్తుంది.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి.

- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ IPS.
- నూతన సాంకేతిక వ్యవస్థ పై అవగాహన కలిగి ఉండాలి.
- ఫిర్యాదుదారులకు, బాధితులకు పోలీసులు న్యాయం చేస్తారనే నమ్మకం, భరోసా కల్పించాలి:
- రాబోయే గణేష్ ఉత్సవాలకు ఎలాంటి సమస్యలు లేకుండా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయాలి.




**ఆగస్టు 19, నారాయణ పేట(సమయం న్యూస్) :** పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల బాధితులకు పోలీస్ అండగా ఉన్నారనే నమ్మకం, భరోసా కల్పిస్తూ వారి పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐ.పీ.ఎస్ సూచించారు. వార్షిక తనిఖీ లలో భాగంగా మద్దూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న ఎస్పీ కి స్టేషన్ పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకొని పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ లోని పోలీస్ సిబ్బంది వివరాలు, పోలీసు శాఖ అందించిన కిట్ ఆర్టికల్స్ ను పరిశీలించి వాటిని జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయి, వాటిని ఏవిదంగా పరిష్కరించాలని సూచనలు చేశారు. రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లు చేసుకోవాలని, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అలాగే విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ గ్రామాలను ప్రతిరోజు విధిగా సందర్శించి. సమస్యలు తెలుసుకొని సమాచారని సేకరించాలని, గణేష్ విగ్రహాల సమాచారాన్ని సేకరించి, వారు ఆన్లైన్ పోలీస్ పోర్టల్ లో అనుమతి పొందే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి ఎస్పీ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... 24ౖ7 నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకాన్ని, భరోసా కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలి అని ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతో పాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు స్పందించలసిన బాధ్యత అందరిపై ఉంది అని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్, బిట్లు, పెట్రోలింగ్ పగడ్బందీగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని, ప్రతి ఒక్కరు సాంకేతిక వ్యవస్థను సద్వినియోగం చేసుకొని,నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజలకు సామాజిక విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ తనిఖీల్లో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ సైదులు, ఎస్సై విజయ్ కుమార్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- వర్షాలు,సహాయక చర్యలు, ఇందిరమ్మ ఇండ్లు,ఇతర ప్రాధాన్య కార్యక్రమలపై
- ఎం.పి.డి. ఓ.లు,తహాశీల్దార్ లు, ఎం.పి. ఓ.లు, ఏ.పి. ఎం.లు, ఏ.పి. ఓ లతో వెబెక్స్ ద్వారా సమీక్ష




**మహబూబ్ నగర్ ఆగస్టు19( సమయం న్యూస్).:** జిల్లాలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్ నుండి వర్షాలు, సహాయక చర్యలు,ఇందిరమ్మ ఇండ్లు,ఇతర ప్రాధాన్య కార్యక్రమాలపై ఎం.పి.డి. ఓ.లు,తహాశీల్దార్ లు, ఎం.పి. ఓ.లు, ఏ.పి. ఎం.లు, ఏ.పి. ఓ.లు,పంచాయతీ కార్యదర్శులతో వెబెక్స్ సమావేశం నిర్వహించి సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ముఖ్యంగా హెడ్ క్వార్టర్ లోనే ఉండాలని ఆదేశిం చారు శిథిలావస్థకు చేరిన పాత భవనాల్లో ఉన్న వారిని దగ్గరలో సహాయక శిబిరాలకు తరలించి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు .వర్షాల వలన పాక్షికంగా, పూర్తిగా దెబ్బతిన ఇండ్ల కు ప్రభుత్వం నుండి అందే సహా యం అందించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ లను ఆమె ఆదేశించారు.చెరువులు నిండి అలుగు పారి ఇండ్లల్లో ప్రవేశించే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని ఆదేశించారు. చెరువులు నిండి గండి పడే ప్రమాధం ఉందని,ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచుకొని అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.లో కాజ్ వే లురోడ్లు పైకి వరద నీరు వచ్చిన చోట ట్రాపిక్ మల్లించి తగు ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఎం.పి. ఓ లు,పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతి ని సమీక్షించారు.ఇప్పటి వరకు మొదలు పెట్టని ఇండ్లను మార్కింగ్ చేసి గ్రౌండింగ్ చేయాలని అన్నారు.స్లాబ్ వరకు నిర్మాణం అయిన ఇండ్లను త్వరగా ఆగస్టు 24 వరకు పూర్తి చేయాలని ఆదేశించారు.బిల్లు లు చెల్లింపు పై సమీక్షించి పూర్తి చేసిన ఇండ్లకు దశల వారీగా నిర్మాణం బట్టి బిల్లులు చెల్లిం చాలని గృహ నిర్మాణ శాఖ పి.డి. ని ఆదేశించారు.స్థానిక సంస్థల ఎన్నికల సంబంధించి ఓటర్ మ్యాపింగ్ నిర్వహిం చాలని ఆదేశించారు.డి.ఆర్. డి. ఓ ద్వారా కమ్యూనిటీ సోక్ పిట్ లు,ఇతర పనులు జాతర ద్వారా పనులు చేప ట్టాలని సూచించారు. ఈ వెబెక్స్ లో స్థానిక సంస్థల అద̀నపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జడ్.పి. సి.ఈ.ఓ వెం కటరెడ్డి, డి.ఆర్.డి ఓ నరసింహులు, డి.పి.ఓ పార్థసారథి, గృహ నిర్మాణ శాఖ పిడి వైద్యం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర సర్కార్... రైతు ద్రోహి

- తెలంగాణ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు బీజేపీ సర్కారు రాజకీయ కుట్రలు చేస్తుంది
- తెలంగాణకు కేటాయించిన యూరియాను తక్షణమే రిలీజ్ చేయాలి
- బీజేపీ సర్కారు కుట్ర పూరిత చర్యలతో తెలంగాణ రాష్ట్ర రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- రైతులకు న్యాయం జరిగే వరకు మా ఆందోళన కొనసాగిస్తాం
- వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య




**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం యూరియా కేటాయించాలంటూ ఢిల్లీలో ధర్నా చేస్తున్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య..తెలంగాణలో యూరియా కొరత సృష్టించడాన్ని నిరసిస్తూ.. మంగళవారం పార్లమెంట్ ఆవరణలో ప్రియాంక గాంధీ గారి ఆధ్వర్యంలో తెలంగాణ ఎంపీలతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆందోళన చేపట్టారు. 'మా వాటా – మాకు ఇవ్వండి – తెలంగాణ రైతుల్ని కాపాడండి' అని రాసి ఉన్న ప్లకార్డు పట్టుకొని నినదించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.... తన అప్రజాస్వామిక విధానాలతో కేంద్ర సర్కార్ తెలంగాణలో యూరియా కృత్రిమ కొరతను సృష్టిస్తుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విమర్శించారు. తాము తెలంగాణ రాష్ట్రానికి అదనంగా యూరియా ఇవ్వాలని కోరడం లేదని, కేటాయించిన వాటానే రిలీజ్ చేయాలని అడుగుతున్నట్టు చెప్పారు. తెలంగాణకు మొత్తం 8.30 లక్షల టన్నుల యూరియాను కేంద్రం కేటాయిస్తే.. కేవలం 5.32 లక్షల టన్నులు మాత్రమే రిలీజ్ చేసినట్టు చెప్పారు. ప్రతి నెలా రావాల్సిన వాటా కన్నా తక్కువగా యూరియా సరఫరా చేసి...రాష్ట్రంలో కేంద్ర సర్కారు యూరియా కొరతను సృష్టించిందని అన్నారు. కేంద్ర సర్కారు కుట్ర పూరిత చర్యలతో తెలంగాణ రాష్ట్ర రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. జూన్ చివరి వారంలో కేంద్రమంత్రి నడ్డాను తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి గారు కలిసి జులైలోనే మొత్తం యూరియాను కేటాయించాలని కోరారని గుర్తు చేసారు. ఏనాడూ రైతుల పక్షాన నిల్చోని బీజేపీ.. రైతు ద్రోహి అని ఫైర్ అయ్యారులంగాణకు కేటాయించిన యూరియాను తక్షణమే రిలీజ్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ డిమాండ్ చేశారు. రైతుల బాధలు రాష్ట్రంలోని బీజేపి మంత్రులు, ఎంపీలకు కనిపించడం లేదా? అని ఎంపీ మండిపడ్డారు. పార్లమెంట్ సమావేశాల ముగింపు వరకు యూరియా కోసం మకరద్వార్ ముందు ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు.

# తెలంగాణ, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా గణేష్ ఉత్సవాలు

**- రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్**




**హైదరాబాద్, ఆగస్19 ( సమయం న్యూస్ :** హైదరాబాద్ సహా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో రానున్న గణేష్ ఉత్సవాలను తెలంగాణ, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా వైభవోపేతంగా నిర్వహిస్తామనిరాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలగణేష్ ఉత్సవాలు%–%2025 ఏర్పాట్ల పైఎంసిఆర్ హెచ్ఆర్ డి లో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన సమన్వయ సన్నాహక సమావేశం నిర్వహించారు.సమావేశంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, దయానంద్, డీజీపి డా జితేందర్ , ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, భాగ్యనగర్, బాలాపూర్, ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ....ఈ నెల 27 వ తేదీన ప్రారంభమై సెప్టెంబర్ 6 వ ముగియనున్నగణేష్ ఉత్సవాలు%–%2025 సజావుగా జరిపేందుకు నిర్వాహకులు,ప్రజలు తమ పూర్తి సహకారం అందించాలనీ ప్రభుత్వం తరపున కోరుతునన్నారు.

భక్తి పారవశ్యంతో ఆధ్యాత్మిక ఉట్టిపడేలా ధార్మిక కార్యక్రమాన్ని గతం సంవత్సరం కంటే ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి గారి సూచన, మార్గదర్శనం మేరకు గణేష్ ఉత్సవాల ప్రతిష్టాపన, నిర్వహణ, నిమజ్జనం సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.శాంతి భద్రత లకు విఘాతం కలగకుండా , ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్, అగ్ని ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు చేపట్టలనీ సంబంధిత అధికారులకు సూచించారు. నిర్వహకులు స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి మండపం వద్ద విద్యుత్ ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై కరపత్రాలను ముద్రించి ప్రజలకు పంపిణీ చేయాలని విద్యుత్ అధికారులకు మంత్రి సూచించారు.ఇప్పటికే రోడ్డు సేఫ్టీ కార్యక్రమం ద్వారా నగరంలో రోడ్లకు మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల రోడ్లు దెబ్బతింటున్నాయని చెప్పారు.అదనపు నిధులతో దెబ్బతిన్న రోడ్లకు నార్మల్ కండిషన్ కు తెస్తున్నట్లు తెలిపారు.ఎండోమెంట్, సాంస్కృతిక శాఖలు ఉత్సవ ప్రాధాన్యాన్ని సమాజానికి ఉపయోగపడేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు.సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. గణేష్ ఉత్సవాలలో శాఖలు తమకు ఇచ్చిన భక్తి భావంతో బాధ్యతను నిక్కచ్చిగా నిర్వర్తించాలనీ ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇది అందరి పండుగ. హైదరాబాద్ లో జరిగే బిగ్గెస్ట్ ఫెస్టివల్.అన్ని ప్రభుత్వ శాఖలు, ఉత్సవ సమితి ,ప్రజలు పరస్పర సహకారంతో సక్సెస్ చేద్దామని మంత్రి అన్నారు.

**జీహెచ్ఎంసీది కీ రోల్:మేయర్..** మేయర్ గద్వాల విజయలక్ష్మీ మాట్లాడుతూ....గణేష్ ఉత్సవాల నిర్వహణలో జీహెచ్ఎంసీది అతిపెద్ద బాధ్యత అని అన్నారు. వేడుకల్లో జీహెచ్ఎంసీ చేస్తున్న ఏర్పాట్ల పై కమిషనర్ సమావేశంలో సవివరమైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని అన్నారు.లోటుపాట్లు సమీక్షించుకుంటూ గత సంవత్సరం కంటే వైభవంగా వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు.క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే ఉత్సవ సమితి సభ్యులు లిఖిత పూర్వకంగా తనకు గాని, కమిషనర్ కు గానీ తెలిజేస్తే ...వాటిని పరిష్కరిస్తామని అన్నారు. వర్షాలు కురుస్తున్నందున నిర్వాహకులు, ప్రజలు, యంత్రాగం అప్రమత్తంగా ఉంటూ ఉత్సవాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా సేఫ్ గా జరుపుకుందామని అన్నారు.

**డీజీపి డా జితేందర్ మాట్లాడుతూ...** గణేష్ ఉత్సవాలలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయం, సహకారంతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. గత సంవత్సరం కంటే అదనంగా సిబ్బందిని డ్యూటీ కి ఉపయోగిస్తామని చెప్పారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఎలాంటి గ్యాప్ లేకుండా సమన్వయం చేసుకుంటే వేడుకలు బాగా జరుగుతాయన్నారు. వర్షం పడుతున్నందున ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డీజీపి సూచించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ... గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జరిగే గణేష్ ఉత్సవాలలో జీహెచ్ఎంసీ కీలక పాత్ర పోషిస్తుందనీ చెప్పారు.జీహెచ్ఎంసీ అన్ని విభాగాలు, ఇతర శాఖలతో సమన్వయంతో పౌరుల సౌకర్యం, భద్రత దృష్ట్యా నిరంతరం కృషి చేస్తున్నాయని ఆయన చెప్పారు.ఊరేగింపు జరిగే ప్రధాన మార్గాలు , జాతీయ రహదారుల్లో గుంతలు పూడ్చడం ,రోడ్డు మరమ్మత్తు పనులు చేస్తున్నట్లు తెలిపారు. మౌలిక సదుపాయాలతో పాటుశుభ్రతా చర్యలు, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్లు, వైద్య శిబిరాలు, కృత్రిమ పాండ్ ల నిర్మాణం వంటి ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఇంజనీరింగ్ బృందాలు హుస్సేన్‌సాగర్‌తో పాటు ప్రధాన చెరువులు, నిమజ్జన స్థలాల్లో క్రేన్లు, పరికరాలను సిద్ధం చేస్తున్నాయన్నారు. నగర ప్రజలకు 2 లక్షల ఎకో ఫ్రెండ్లీ గణేష్ ల ప్రతిమలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. వేడుకల్లో బడ్జెట్, మౌలిక సదుపాయాల సహకారం అందిస్తున్నామని కమిషనర్ మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు గణేష్ మండపాలకు గత సంవత్సరం లాగే ఉచిత విద్యుత్ అందిస్తామని %u+ఙాణజూజవీణ% ముషారఫ్ అలీ ఫరూఖీ తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూస్తామన్నారు.

**"గణేష్ నిమజ్జన కార్యాచరణ" గైడ్ ను ఆవిష్కరించిన మంత్రి**

గణేష్ ఉత్సవాలలో ప్రభుత్వ శాఖలు, విభాగాల మధ్య సమన్వయం, సహకారం, సమాచారం పెంపొందించే ఉద్దేశ్యంతో జిహెచ్ఎంసి ప్రత్యేకంగా రూపొందించిన

గణేష్ నిమజ్జన కార్యాచరణ" గైడ్ ను మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ , డీజీపీ, కమిషనర్ లు సమావేశంలో ఆవిష్కరించారు. జోన్ లు, సర్కిల్ ల వారిగా శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యాచరణ, బాధ్యుల మొబైల్ నెంబర్ లు, గణేష్ యాక్షన్ టీం వివరాలు ఇందులో పొందుపరిచారు. సమావేశంలో ఉత్సవాల నిర్వహణకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చక్కగా వివరించినందుకు ఉత్సవ సమితి సభ్యులు జీహెచ్ఎంసీనీ.అభినందించారు.సమావేశంలో ఎన్విరాన్ మెంట్ , అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీమ్, అదనపు డీజీపీ మహేశ్ భగవత్, అగ్నిమాపక డీజీ నాగి రెడ్డి , %ష్ట్రఎంఝ% కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్,హైదరాబాద్ సిపి సి వి ఆనంద్, రాచకొండ సీపీ సుధీర్ బాబు , సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి,హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, రంగారెడ్డి నారాయణ్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి,

ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, భాషా సంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, సమాచార శాఖ అదనపు డైరెక్టర్ బి జగన్, అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, సమాచార వాటర్ వర్క్స్, రెవెన్యూ, ఆర్ అండ్ బి , ట్రాన్స్పోర్ట్ , ఆర్టీసీ , అగ్నిమాపక, సమాచార శాఖ, రైల్వే , మెట్రో , భాషా సంస్కృతిక శాఖ,నీటి పారుదల, కాలుష్య నియంత్రణ , వైద్య ఆరోగ్య శాఖ ,ప్రోటోకాల్, ఎండోమెంట్, భాగ్యనగర్, ఖైరతాబాద్, బాలానగర్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కూడా సమావేశంలో పాల్గొన్నారు.